RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD

సంపుటి : 10 సంచిక : 245 శుక్రవారం 04 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

# హైదరాబాద్‌లో భారీ వర్షం

## సెక్రటేరియట్ ముందు చెరువును తలపిస్తున్న రహదారి



2లో

- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీవర్షం
- జలమయమైన రహదారులు
- రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో నిలిచిపోయిన ట్రాఫిక్
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు, బాటసారులు
- వచ్చే 3 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

### ఇది హెచ్‌సీయూ

# విద్యార్థుల విజయం

- కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం తీర్పుపై కేటీఆర్
- కంచ గచ్చిబౌలి పర్యావరణ పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు ధన్యవాదాల
- ఉద్యమకారులు, సెలబ్రెటీలు, పర్యావరణ ప్రేమికులు, మీడియా, సోషల్ మీడియా.. ప్రతి ఒక్కరికీ విద్యార్థుల తరఫున ధన్యవాదాలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



కంచ గచ్చిబౌలి పర్యావరణ పరిరక్షణ కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల విజయం. విద్యార్థుల నిస్వార్థ నిరంతర స్ఫూర్తివంతమైన పోరాటం వల్లనే ఈ సానుకూల తీర్పు వచ్చింది. కంచ గచ్చిబౌలి భూముల పరిరక్షణ కోసం మద్దతు ఇచ్చిన ఉద్యమకారులు, సెలబ్రెటీలు, పర్యావరణ ప్రేమికులు, మీడియా, - వివరాలు 2 లో

# 'స్వర్ణ గ్రామం' పేరుతో

## ఐఏఎస్‌ల పల్లె నిద్ర



- ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలి
- కేబినెట్ భేటీ అనంతరం మంత్రులతో సుదీర్ఘంగా మాట్లాడిన సీఎం
- ప్రభుత్వం ఇస్తున్న పథకాలు, రుషికొండ ప్యాలెస్‌పై చర్చ
- ప్రజలకు ఎంతో చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నామని వ్యాఖ్య
- శాఖలకు స్వయం ప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్యాస్‌ను ఎలా వినియోగించాలి

స్వర్ణ గ్రామం పేరుతో ఐఏఎస్‌లు పల్లె నిద్ర చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఉన్నతాధికారులు 3 రోజులు, 2 రాత్రులు పల్లెనిద్ర చేయాలని నిర్ణయించారు. మంత్రివర్గ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం పలు అంశాలపై మాట్లాడారు. ప్రజలకు ఎంతో చేసి సరైన ప్రచారం చేసుకోలేక పోతున్నామని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కర్మయోగి ట్రైనింగ్ ప్రోగ్రామ్?పై చర్చించారు. శాఖలకు స్వయం ప్రతిపత్తి కల్పించే దిశగా ఆప్యాస్‌ను ఎలా వినియోగించాలనే అంశంపై మంత్రులతో - వివరాలు 2 లో

# దేశవ్యాప్తంగా టోల్ ట్యాక్స్ పెంపు



2లో

- హైవే ఎక్కితే ఇక బాదుడే!
- ప్రధాన మార్గాల్లో టోల్ పన్ను పెంపు
- వాహనదారులకు షాకింగ్ న్యూస్
- టోల్ పన్నును 5 శాతం వరకు పెంచిన

# కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తున్నాం

- అమెరికా దేశాధ్యక్షుడు ట్రంప్.. సుంకాలు విధిస్తున్నారు
- భారత్‌కు సైతం ఆయన సుంకం విధించారు
- వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ స్పందించింది
- సుంకాల వల్ల ఎదురయ్యే చిక్కులపై అధ్యయనం చేస్తున్నామని స్పష్టం



2లో

# 'సుప్రీం' తీర్పును అంగీకరించబోం

- నోట్ల కట్టలతో దొరికిన జడ్జిని ఏం చేశారు?
- పశ్చిమ బెంగాల్‌లో 25 వేల మంది టీచర్ల నియామకాలను రద్దుచేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించారు
- న్యాయ వ్యవస్థపై తమ ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉంది
- అయినప్పటికీ ఈ తీర్పును అంగీకరించబోం



పశ్చిమ బెంగాల్‌లో 25 వేల మంది టీచర్ల నియామకాలను రద్దుచేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు.న్యాయ వ్యవస్థపై తమ ప్రభుత్వానికి - వివరాలు 2 లో

# న్యాయం జరగడం లేదు !

- సునీతను ఏమైనా చేస్తారేమో
- వైఎస్ వివేకా హత్య కేసులో నిందితుడైన అవినాష్ రెడ్డి వ్యవహార శైలిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్య
- నిందితుడు అవినాష్‌రెడ్డి బెయిల్‌పై ఉండి సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపణ
- వివేకా హత్య కేసుపై వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు



వైఎస్ వివేకా హత్య కేసులో నిందితుడైన అవినాష్ రెడ్డి వ్యవహార శైలిపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డి బెయిల్‌పై యథేచ్ఛగా బయట తిరగడం వలనే న్యాయం జరగడం లేదని షర్మిల అభిప్రాయపడ్డారు. ఇంక అవినాష్‌రెడ్డి బెయిల్‌పై బయట ఉండి సాక్షులను బెదిరిస్తున్నారని ఆరోపించారు.బెయిల్?పై ఉన్న వ్యక్తులు సాక్షులను బెదిరించి, ఒత్తిడి చేస్తుంటే న్యాయం ఇంకెప్పటికి జరుగుతుందని ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. - వివరాలు 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 04 - 04 - 2025



## దేశవ్యాప్తంగా టోల్ ట్యాక్స్ పెంపు



హైవే ప్రయాణికులకు షాకింగ్ న్యూస్. ఇకపై హైవేలో ప్రయాణం మీ జేబుకు భారంగా మారనుంది. ఎందుకంటే టోల్ ట్యాక్స్ పేమెంట్?ను పెంచింది. ఈ మేరకు దేశవ్యాప్తంగా హైవే విభాగాలపై టోల్ ఛార్జీలను సగటున 4 నుంచి 5 శాతం వరకు పెంచినట్లు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా తెలిపింది. అయితే జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో డ్రైవర్లకు పెరిగిన ఈ టోల్ పన్ను ఏప్రిల్ 1 నుంచే అమల్లోకి వచ్చిందని గమనించాలి.ఏడాది తిరగకముందే మళ్లీ పెంపు: గతంలోనే జూన్ 2024లో ఈ టోల్ ట్యాక్స్ పెంచారు. ఇప్పుడు ఏడాది లోపే మరోసారి టోల్ పన్ను పెరగడం గమనార్హం. న్యూస్ ఏజెన్సీ ప్రకారం.. టోకు ధరల సూచిక ఆధారంగా ద్రవ్యోల్బణంతో టోల్ రేట్లను సమలేఖనం చేసే వార్షిక సమీక్షలో భాగంగా ఈ టోల్ పన్ను పెంపుదల వచ్చింది. అయితే అన్ని జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలకు వేర్వేరు టోల్ రేట్ల పెంపుదలలను ఆదేశించిందని సమాచారం. అంటే వివిధ టోల్ ప్లాజాలు, మార్గాలలో వివిధ రకాల వాహనాలకు టోల్ పన్ను భిన్నంగా పెరిగిందన్నమాట.ప్రధాన మార్గాల్లో టోల్ పన్ను పెంపు: దేశవ్యాప్తంగా ప్రధాన మార్గాలను ఉపయోగించే డ్రైవర్లపై తాజా టోల్ పన్ను పెరుగుదల ప్రభావం చూపుతుందని తెలుస్తోంది. ఈ మార్గాల్లో దిల్లీ-మీరట్ ఎక్స్‌ప్రెస్‌వే, తూర్పు పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వే, దిల్లీ-జైపూర్ హైవే వంటి హైవేలు కూడా ఉన్నాయి. జాతీయ రహదారుల రుసుము (ధరల నిర్ధారణ, సేకరణ) నియమాలు, 2008 ప్రకారం.. ప్రతి సంవత్సరం ఈ టోల్ రేట్లను సర్దుబాటు చేస్తుంది.తాజా టోల్ పన్ను పెంపు దేశవ్యాప్తంగా దాదాపు 855 టోల్ ప్లాజాలను ప్రభావితం చేస్తుంది. వీటిలో 675 ప్రభుత్వ నిధులతో నడుస్తున్నవి, 180 ప్రైవేట్ కాంట్రాక్టర్ల ద్వారా నిర్వహించడం జరుగుతోంది. అయితే భారత్‌లోని మరో ప్రధాన రహదారి అయిన దిల్లీ-జైపూర్ హైవేలో ఖేర్కి దౌలా టోల్ ప్లాజా వద్ద ప్రయాణీకుల వాహనాలకు టోల్ పన్ను పెంపులేదు. కానీ భారీ వాహనాలకు మాత్రం ప్రతి రౌండ్‌కు రూ.5 చొప్పున పెంచారు.హైవే మౌలిక సదుపాయాలకు మద్దతుగా పెరిగిన టోల్ పన్ను నుంచి ఆదాయం: ఈ పెరుగుదల ప్రామాణిక వార్షిక సవరణలకు అనుగుణంగా ఉందని, ప్రతి హైవే సెగ్మెంట్‌కు వివిధ స్థాయిలలో వర్తిస్తుందని అధికారులు తెలిపారు. పెరిగిన టోల్ పన్ను ద్వారా వచ్చే అదనపు ఆదాయాన్ని హైవే మౌలిక సదుపాయాల నిర్వహణ, కొనసాగుతున్న విస్తరణ ప్రాజెక్టులకు ఖర్చు చేస్తామని హామీ ఇచ్చింది.

## 'సుప్రీం' తీర్పును అంగీకరించబోం



అపారమైన గౌరవం ఉందని.. అయినప్పటికీ ఈ తీర్పును అంగీకరించబోమని అన్నారామె.ఈ దేశ పౌరురాలిగా నాకు ప్రతీ హక్కు ఉంటుంది. అలా.. మానవతా ధృక్పథంతో నా అభిప్రాయం తెలియజేస్తున్నా. న్యాయమూర్తులపై అపారమైన గౌరవం ఉన్నప్పటికీ ఈ తీర్పును నేను అంగీకరించబోను. అయినప్పటికీ ప్రభుత్వపరంగా కోర్టు చెప్పినట్లు నడుచుకుంటాం. స్కూల్ సర్వీస్ కమిషన్‌ను రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ తిరిగి ప్రారంభించాలని కోరినట్లు తెలిపారామె. ఈ క్రమంలోనే ఢిల్లీ నోట్ల కట్టల జడ్జి అంశాన్ని ఆమె ప్రస్తావించారు.ఒక సిట్టింగ్ జడ్జి నివాసంలో నోట్ల కట్టలు దొరికితే కేవలం ట్రాన్స్‌ఫర్‌తో సరిపెడతారా?. అదే నియామకాల్లో మోసం జరిగిందని మొత్తం ప్రక్రియనే రద్దు చేస్తారా?. అలాంటప్పుడు వీళ్లను ఎందుకు బదిలీతో సరిపెట్టకూడదు అని మమతా అన్నారు. అలాగే.. నియామకాల రద్దుకు సంబంధించి ఆదేశాలు ఇచ్చిన తొలి జడ్జి ఇప్పుడు బీజేపీ ఎంపీగా ఉన్నారని, ఈ తీర్పు వెనుక బీజేపీ, సీపీఎంల కుట్ర దాగుంది అని అన్నారామె. బెంగాల్ విద్యా వ్యవస్థ కుప్పకూల్చాలని బీజేపీ ఉవ్విళ్లూరుతోందని మండిపడ్డారామె.బెంగాల్‌లో 25 వేల మంది టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ నియమకాలను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఇవాళ సుప్రీం కోర్టు ఆ తీర్పును సమర్థించింది. ఈ నియామకాల ప్రక్రియ మొత్తం మోసపూరితంగా జరిగినట్లు స్పష్టమవుతోంది. తిరిగి సరిదిద్దుకోలేని కళంకం ఇది. ఎలాంటి మోసానికి పాల్పడకుండా ఎంపికైన అభ్యర్థులు కూడా బాధపడాల్సి వస్తోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. హైకోర్టు తీర్పు విషయంలో ఎలాంటి జోక్యం చేసుకోబోమని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ స్పష్టం చేసింది.అయితే సుప్రీం కోర్టు వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మమతా బెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరి కారణంగా.. అంతమందిని శిక్షించడం ఏంటని ప్రశ్నించారామె. ఇది కేవలం 25 వేల మంది అభ్యర్థులకు మాత్రమే సంబంధించిన విషయం కాదని.. వాళ్ల కుటుంబాలకు సంబంధించిన అంశమని అన్నారామె.2016లో జరిగిన 25 వేల టీచర్ల నియామకాల్లో అక్రమాలు జరిగినట్లు గతంలో పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన కలకత్తా హైకోర్టు ఈ నియామకాలను రద్దు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈక్రమంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకునేందుకు సరైన కారణాలు లేవని పేర్కొంది. మూడు నెలల్లో కొత్తగా టీచర్ల నియామకాలు చేపట్టాలని ఆదేశించింది.

## ఇది హెచ్‌సీయూ విద్యార్థుల విజయం



సోషల్ మీడియా.. ప్రతి ఒక్కరికీ విద్యార్థుల తరపున ధన్యవాదాలు అని కేటీఆర్ పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీం కోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది సుప్రీంకోర్టు.కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగిన సంగతి తెలిసిందే. 400 ఎకరాల్లో చెట్ల నరికివేత పనులు ఆపాలని దాఖలైన పిటిషన్లపై హైకోర్టు స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కేసు విచారణను ఈ నెల 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టొద్దని ఆదేశించిన కోర్టు.. అప్పటిలోగా కౌంటర్ దాఖలు చేయాలని సూచించింది. హైకోర్టులో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాలపై కౌంటర్ దాఖలు చేసేందుకు ఏజీ హైకోర్టును గడువు కోరారు. ఈ మేరకు కోర్టు కేసును వాయిదా వేసింది.

# 'స్వర్ణ గ్రామం' పేరుతో ఐఏఎస్‌ల పల్లె నిద్ర

మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. ప్రభుత్వం చేసిన మంచిని ప్రజలకు చెప్పుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో పొరుగు రాష్ట్రాల్లో నాలుగో వంతు కూడా అమలు చేయడం లేదని సీఎం వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆదేశించారు. ప్రతి శాఖ కేంద్ర పథకాలను అధ్యయనం చేసి రాష్ట్రానికి నిధులు వచ్చేలా ప్రయత్నం చేయాలని మంత్రులకు సీఎం సూచించారు.రుషికొండపై భవనాలను ఏం చేద్దాం: రుషి కొండ ప్యాలస్?పైనా మంత్రులతో సీఎం చర్చించారు. రుషికొండపై జగన్ నిర్మించిన భవనాలను ఏం చేయాలన్న దానిపైనా మరోమారు చర్చించారు. మొదట మంత్రులంతా రుషి కొండ ప్యాలస్?ను సందర్శించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఆ తర్వాత ఏం చేద్దామన్న అంశంపై మంత్రులు అభిప్రాయాలు చెప్పాలని సీఎం చంద్రబాబు తెలిపారు.

**'దశాబ్దాల సమస్యకు 10 నెలల్లోనే పరిష్కారం' - ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి లోకేశ్**

ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం: గత ప్రభుత్వంలో ఓ పద్ధతి లేకుండా ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను ఆప్కాస్ ద్వారా దుర్వినియోగం చేసిందని చంద్రబాబు మండిపడ్డారు. విచ్చలవిడి నియామకాలతో వ్యవస్థల్ని దుర్వినియోగం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క టీటీడీలోనే 4000 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారని చెప్పారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలకు సరైన విధివిధానాలు అవసరమని స్పష్టం చేశారు. దీనిపై ఒక మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసి, ఔట్ సోర్సింగ్ నియామకాలను సక్రమ పద్ధతికి తీసుకొద్దామని సూచించారు.మనం అప్రమత్తంగా ఉండాలి: పాస్టర్ ప్రవీణ్ మరణంపై ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చేలా వైఎస్సార్సీపీ వ్యవహరిస్తోందని చంద్రబాబు మండిపడ్డారు. సీసీ కెమెరాల్లో ఒక్కో అంశం బయటకు వస్తోందని ప్రవీణ్ మరణం మిస్టరీ చేదనలో అవి కీలక పాత్ర పోషిస్తున్నాయని వ్యాఖ్యానించారు. మనం అప్రమత్తంగా ఉండకపోతే బాబాయ్ గొడ్డలి, కోడికత్తి, గులకరాయి తరహాలో అన్నీ మనపైనే వేస్తారని మండిపడ్డారు. చేసిన మంచి చెప్పుకోవటానికి ఇబ్బందులు పడుతుంటే లేని



నిందలు మనపై వేసే కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో మంచి ఉద్దేశంతో పోస్టులు పెడుతుంటే వాటిని వక్రీకరించి చెడు సందేశాలను వ్యాప్తి చేస్తున్నారని ధ్వజమెత్తారు.పీపీపీ విధానంతో డ్రీమ్ ప్రాజెక్ట్: పోలవరం- బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టును పూర్తిచేయడం ద్వారా రాష్ట్రంలో కరవు కష్టాలు తీర్చడంతో పాటు తెలంగాణకు నీరు అవసరమైనా ఇవ్వొచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు. తన డ్రీమ్ ప్రాజెక్టైన దీనిని పీపీపీ విధానంతో అనుకున్న సమయానికి పూర్తిచేసి తీరాలని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం సహకారం కూడా అందే అవకాశం ఉందని సహచర మంత్రులతో సీఎం తన అభిప్రాయాలు పంచుకున్నారు.

# న్యాయం జరగడం లేదు





మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా సునీతకు ఇద్దరు పిల్లలున్నారని కానీ ఆమె ప్రాణాలకు రక్షణ లేదని షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. వివేకా హత్య కేసు నిందితులు సునీతను ఏమైనా చేస్తారనే భయం ఉందని ఇటీవల నాకు తెలిసిన అంశాలు నన్ను ఆలోచింపజేస్తున్నాయని షర్మిల వివరించారు.

**సునీతకు ఇద్దరు పిల్లలున్నారు - ఆమె ప్రాణాలకు రక్షణ లేదు: వైఎస్ షర్మిల**

అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్‌పై ప్రభుత్వం అఫిడవిట్‌లో పలు అంశాలు చెప్పిందని విచారణ అధికారులను అవినాష్ పిలిపించుకుని బెదిరించారని అఫిడవిట్‌లో ఉందని షర్మిల పేర్కొన్నారు. అవినాష్ బెయిల్‌పై ఉన్నందునే సునీతకు న్యాయం జరగట్లేదని సాక్షులను బెదిరించి ఒత్తిడి తెస్తున్నా బెయిల్ రద్దు చేయట్లేదని అన్నారు. సునీత, ఆమె భర్త హత్య చేయించారని తప్పుడు రిపోర్టుపై అవినాష్ అధికారులతో సంతకాలు చేయించారు కానీ హత్య జరిగిన సమయంలో ఘటనా స్థలంలో ఉన్నది అవినాష్ రెడ్డేనని స్పష్టం చేశారు.నిందితుడు అవినాష్‌రెడ్డి బెయిల్‌పై ఉండి సాక్షులను బెదిరిస్తున్నారు. అలానే వివేకా కేసులో సాక్షులు ఒక్కొక్కరుగా ప్రాణాలు కోల్పోతున్నారు. సునీతకు ఇద్దరు పిల్లలున్నారు ఆమె ప్రాణాలకు రక్షణ లేదు. వివేకా కేసు నిందితులు సునీతను ఏమైనా చేస్తారనే భయం ఉంది. ఇటీవల నాకు తెలిసిన అంశాలు నన్ను ఆలోచింపజేస్తున్నాయి. అవినాష్ బెయిల్ రద్దు పిటిషన్‌పై ప్రభుత్వ అఫిడవిట్‌లో పలు అంశాలు చెప్పింది. విచారణాధికారులను అవినాష్ పిలిపించుకుని బెదిరించారని అఫిడవిట్‌లో ఉంది. అవినాష్ బెయిల్‌పై ఉన్నందునే సునీతకు న్యాయం జరగట్లేదు.

# హైదరాబాద్‌లో భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ నగరంలో సుమారు గంటపాటు వర్షం దంచి కొట్టింది. భారీగా కురిసిన వానతో నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వర్షానికి వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్ ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. రోడ్లపై వర్షపు నీరుతో వాహనదారులు, బాటసారులు ఇబ్బందులు పడ్డారు. నగరంలో వర్షం కారణంగా పలు చోట్ల విద్యుత్ నిలిచిపోయింది.సెక్రటేరియట్ ముందు చెరువును తలపిస్తున్న రహదారి : భారీగా కురిసిన వర్షానికి తెలంగాణ సెక్రటేరియట్ ముందు రహదారులు చెరువును తలిపించాయి. రహదారులపై భారీగా నీరు చేరడంతో అటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఛార్మినార్‌లోని ఓ మీనార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది.వచ్చే 3 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు : ఖైరతాబాద్‌లో ప్రధాన రహదారిపై వరదనీరు భారీగా నిలిచింది. ఖైరతాబాద్ నుంచి పంజాగుట్ట వైపు వెళ్లే వాహనాలు ట్రాఫిక్ పోలీసులు దారిమళ్లిస్తున్నారు. తాజ్‌కృష్ణా వైపు వాహనాలు మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్‌లో మెర్క్యూరి హోటల్ వద్ద కారుపై చెట్టు కూలింది. ప్రమాదం నుంచి ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. పలు చోట్ల ఈదురు గాలులకు చెట్లు నెలకొరిగాయి. దీంతో ట్రాఫిక్?కు అంతరాయం ఏర్పడింది. బేగంపేట, ఖైరతాబాద్, పంజాగుట్ట ప్రధాన మార్గల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాతావరణ కేంద్రం సూచనల మేరకు వచ్చే 3 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని సమాచారం.ట్రాఫిక్? అంతరాయం :సికింద్రాబాద్‌లోని పలు ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి రహదారులన్నీ చెరువులను



తలపిస్తున్నాయి. బోయిన్పల్లి తిరుమలగిరి బౌద్ధ నగర్ రామ్ గోపాల్పేట్ రాణిగంజ్ బేగంపేట్ ప్యాట్నీ అల్వాల్ ప్రాంతాలలో రహదారులపై వరద నీరు ప్రవహిస్తుంది. ఏకధాటిగా కురుస్తున్న వర్షానికి మోకాళ్ల లోతు నీరు రావడంతో పాటు వాహనాలు వెళ్లేందుకు సైతం వీలుకాక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రధాన కూడళ్లలో రహదారులపై ఎక్కడికక్కడే నీరు నిలిచి ఉండడంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంటనే రహదారులపై నిలిచి ఉన్న నీటితో పాటు మున్సిపల్ సిబ్బంది తొలగించే ప్రయత్నం చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.హైదరాబాద్ చంపపేట్, సైదాబాద్, దిల్ సుఖ్ నగర్, ఓవైసీ చౌరస్తా, మలక్‌పేట్, సంతోష్ నగర్, చాదర్ఘాట్,సరూర్ నగర్, కర్మన్ ఘాట్ పరిసర ప్రాంతాల్లో వర్షం పడింది. దీంతో చాదర్ఘాట్ రైల్వే ట్రాక్ కింద వర్షపు నీరు నిలవడంతో వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. రాకపోకలు ఆగి పోయాయి. ముఖ్యమంత్రి ఆదేశాలు : హైదరాబాద్?లో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు.రోడ్లపై నీరు నిలవకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తూ ట్రాఫిక్, విద్యుత్ సమస్యలను త్వరగా క్లియర్ చేయాలని సూచించారు. జిల్లాల్లోనూ కలెక్టర్లు, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తున్నాం



మొదటిపేజీ తరువాయి

అమెరికా దేశాధ్యక్షుడు ట్రంప్.. సుంకాలు విధిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత్‌కు సైతం ఆయన సుంకం విధించారు. ఈ నేపథ్యంలో వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ సుంకాల వల్ల ఎదురయ్యే చిక్కులపై అధ్యయనం చేస్తున్నామని స్పష్టం చేసింది.అమెరికా దేశాధ్యక్షుడిగా పాలన పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు పరస్పర సుంకాలు విధిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ అంశంపై భారత వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం స్పందించింది. డొనాల్డ్ ట్రంప్ విధించిన 27 శాతం సుంకాల వల్ల ఎదురయ్యే చిక్కులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని వెల్లడించింది. అలాగే అమెరికా కొత్త వాణిజ్య విధానంలోని అభివృద్ధి కారణంగా తలెత్తే కొత్త అవకాశాలను సైతం అధ్యయనం చేస్తున్నామని తెలిపింది. వికసిత భారత్‌ను దృష్టిలో పెట్టుకొని.. దేశంలోని పరిశ్రమలు, ఎగుమతిదారులతో సహా వాటాదారులతో చర్చలు జరుపుతూన్నామని వివరించింది. అలాగే సుంకాల అంచనాలతోపాటు ఎదురయ్యే పరిస్థితులను సైతం అంచనా వేస్తున్నామని పేర్కొంది.అమెరికా కొత్త వాణిజ్య విధానం వల్ల కలిగే అవకాశాలను సైతం అధ్యయనం చేస్తుందని తెలిపింది. ఇక అమెరికా అధ్యక్షుడు అన్ని వాణిజ్య భాగస్వాముల నుంచి దిగుమతులపై 10 నుంచి 50 శాతం వరకు అదనపు విలువలకు తగ్గట్లుగా సుంకాలు విధిస్తూ పరస్పర సుంకాలపై ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారని వాణిజ్యం, పరిశ్రల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2025, ఏప్రిల్ 5వ తేదీ నుంచి 10 శాతం బేస్ లైన్ సుంకం అమల్లోకి వస్తుందంది. ఏప్రిల్ 9వ తేదీ నుంచి అదనపు విలువలకు తగ్గట్లు విధుల సుంకం అమల్లోకి రానుందని పేర్కొంది.భారత్ నుంచి దిగుమతులపై 27 శాతం సుంకాన్ని యూఎస్ దేశాధ్యక్షుడు ట్రంప్ విధించారు. అలాగే యూరోపియన్ యూనియన్‌కు 20 శాతం, జపాన్‌కు 24 శాతంతోపాటు దక్షిన కొరియాకు 25 శాతం సుంకం విధించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ మీడియాలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తన స్నహితుడని తెలిపారు. తమతో ఆయన సరిగ్గా వ్యవహరించడం లేదన్నారు. వాళ్లు మా నుంచి 52 శాతం సుంకం వసూల్ చేస్తున్నారన్నాని చెప్పిన సంగతి తెలిసిందే.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 04 - 04 - 2025

# సన్న బియ్యం చారిత్రాత్మక నిర్ణయం



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 3 :** రాష్ట్రంలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. పట్టణంలోని 23 వ వార్డు ఇందిరానగర్ లో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్,లు ప్రారంభించి సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో 10 లక్షల రేషన్ కార్డులు ద్వారా మూడు కోట్ల మందికి పైచిలుకు ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం చరిత్రత్వాత్మకం అని అభివర్ణించారు.దేశ చరిత్రలోనే తెలంగాణ ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి సారథంలో అందించడం గొప్ప వరం అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సహచర మంత్రివర్గ సభ్యులందరూ హామీల అమలుకు నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. లోటు బడ్జెట్ ఉన్న ప్రజల ఆకలి తీర్చాలని సంకల్పంతో సన్న బియ్యం ఇవ్వడం, ఐదు లక్షల మందికి నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద 6000 కోట్ల రుణాలు ఇవ్వడం, 60 వేల మందికి నూతనంగా ఉద్యోగాలు కల్పించడం ఇంకా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన ఎన్ని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధికి జోడెద్దులుగా ముందుకు తీసుకుపోవడం జరుగుతుందని అన్నారు అతి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించడం రేషన్ కార్డులను అందించే కార్యక్రమం జరుగుతుందని ఇప్పటికే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 కు గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు వేయించి పేద ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేసుకొనేటట్లుగా వెసులుబాటు కల్పించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బుషపాక బిక్షపతి నర్సింగరావు మల్లేష్ అనిల్ బర్రె ప్రభాకర్ గంగారం రమేష్ స్వామి తోట మహేందర్ నువ్వుల రాజు పార్వతమ్మ సునీత లావణ్య లక్ష్మి మంజుల పద్మ సుజాత కృష్ణవేణి హేమలత ఎల్లమ్మ ఝాన్సీ మమత లావణ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# నాడు నేడు మారని ఆ అధికారి తీరు ...!

ఎనకట ఒక సామెత అనే వారు పెద్దలు అన్నట్లుగా కుక్క తోకకు ఒక రాయి కడితే చక్కగా వచ్చే నా అన్నట్లుంది అధికారి తీరు....?

సరిగ్గా మూడు నెలలు గడవక ముందే మరల అదే తీరు....!

సమీకృత కార్యాలయ ఉద్యోగులు కింది స్థాయి అధికారుల నుంచి పై స్థాయి అధికారులు తిట్టను వారే లేరంటే అతిశక్తి కాదు,

మాటలు మాత్రం సుద్ధ పూసలే....!

గత జనవరి నెల 30వ తారీఖున వచ్చిన కథనమే ఇందుకు నిదర్శనం...!

తోటి ఉద్యోగులు పనిచేస్తూ ఉంటే,ఓ సెక్షన్ సూపరిండెండెంట్ కేడర్ తహశీల్దారు దర్జాగా నిద్రపోతూ ఎలా కూర్చున్నారో మీరే చూడండి...!

పక్కన కూర్చున్న తోటి ఉద్యోగులకు ఇబ్బంది కలిగించే విధంగా ఓ కుర్చీ పై కూర్చొని చిన్న స్థాయి ఉద్యోగులు తమ పనుల్లో తమ నిమగ్నమై పనులు చేస్తుంటే తన మాత్రం ఏ విధంగా నిద్రపోతున్నారో ఆ అధికారి.





**మహబుబాబాద్ టౌన్ తెలంగాణ సేన ఎప్రిల్ :** మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో ఓ సెక్షన్ సూపరిండెండెంట్ కేడర్ తహశీల్దారు దర్జాగా తన కార్యాలయంలో తన విధులను పక్క దారి పట్టించి,పక్కన కూర్చున్న తోటి ఉద్యోగులకు ఇబ్బంది కలిగించే విధంగా ఓ కుర్చీ పై కూర్చొని చిన్న స్థాయి ఉద్యోగులు తమ పనుల్లో తమ నిమగ్నమై పనులు చేస్తుంటే తన మాత్రం ఏ చక్క నిద్రపోతున్నారో ఆ అధికారి మీరే పై ఫోటోలో చూడొచ్చు, గత జనవరి నెలలో 30వ తేదీన కూడా ఇలాగే ఇతర కార్యాలయానికి, ఓ కార్యాలయంలో ఓ కుర్చీ పై కూర్చుని మరో కుర్చీపై కాలు పెట్టి పడుకోగా వివిధ దినపత్రికలలో కథనం ప్రచురితం కావడంతో జిల్లా ఉన్నత స్థాయి అధికారులు అధికారమే మందలించినట్టు అప్పటి నుండి మరలా అదే తీరుగా వ్యవహరిస్తూ ఉండడం గమనార్హం.ఓ పక్క జిల్లా ప్రజలు అసలు మహబూబాబాద్ జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ప్రజలు తమ తమ వినతులను ఇచ్చి ఆ దరఖాస్తుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదర్శక్షణలు చేస్తుంటే ఈ తహశీల్దార్ క్యాడర్ సూపరిండెండెంట్ మాత్రం ఏం చక్క తన కార్యాలయంలో తను మాత్రం దర్జాగా నిద్రపోతుంటే,తోటి ఉద్యోగులకు కూడా ఇబ్బంది కలుగుతుందని ప్రజలు తమ సమస్యల నివృత్తి కోసం ఈ కార్యాలయానికి వస్తే ఈ అధికారి మాత్రం ఇలా ఉండడం పై తీవ్ర విమర్శలు ఈ అధికారిపై వెలువెత్తుతున్నాయి.ఇప్పటికైనా జిల్లా పరిపాలనాధికారి కలెక్టర్ ఇటువంటి అధికారులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే....? కలెక్టర్ సమీకృత కార్యాలయ ఉద్యోగులపై తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు,ఏ రోజు ఏ అధికారి వద్దకు వెళ్లిన సార్ విజిట్ లో ఉన్నారని కింది స్థాయి ఉద్యోగులు దాటవేస్తున్న సంఘటనలు కోకొల్లలు ఉన్నతాధికారులు ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆదేశాలు ఉన్నా కింది స్థాయి అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులకు ఎటువంటి పరిష్కారం లేకపోవడంతో ప్రజలు మరల దరఖాస్తులు ఇచ్చి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.ఇంత జరుగుతున్నా జిల్లా కలెక్టర్ ఆ అధికారుల పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

# సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల పైన పోలీసులు నిర్బంధం ఆపాలి

సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మే ఆలోచనని ప్రభుత్వం విరమించుకోవాలని విద్యార్థుల మీద ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని అపాలని సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ హెచ్.సీ. యు భూముల రక్షణ కోసం పోరాటం చేస్తున్న విద్యార్థుల పై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి నాయకులను, సీపీఎం నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు.ఐదు రోజుల నుండి పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని , ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తు న్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని కొంతమంది విద్యార్థులను రిమాండ్ చేసారని అన్నారు పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం అనేది సిగ్గుమాలిన చర్య అని ఈ రకమైన పద్ధతులలో ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని డిమాండ్ చేశారు లేకపోతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సీపీఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ నాయకులు గడ్డమీది బాలకృష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్ బుర్రి ఆంజనేయులు,హన్మకొండ సంజీవ కలకోట అనిల్ వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి, గణిపాక ఇంద్ర యాక లక్ష్మి, లక్క రాజు, ఐటిపాముల వెంకన్న పైస గణేష్, నాగరాజు నర్సింహా రాములు,ఎల్లయ్య, వీరన్న, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# రూ 279 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటా చెల్లించలేదు

భువనగిరి ఎంపీ ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్

యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయండి

జిల్లాలో అభివృద్ధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి

పార్లమెంటు లో చామల కిరణ్ కుమార్ రెడ్డి




**భువనగిరి ప్రతినిధి,తెలంగాణ సేనా న్యూస్,ఏప్రిల్ 3 :** గత ప్రభుత్వ ఒప్పందాల మేరకు ,రూ 279 కోట్లు రాష్ట్ర వాటా చెల్లించలేదని ,కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ లో యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ పొడిగింపు పెండింగ్ విషయమై ప్రస్తావించారు. సభలో మాట్లాడుతూ యాదగిరిగుట్ట వరకు ఎంఎంటీఎస్ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని, సందర్భంగా రైల్వే మంత్రిని కోరారు.హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ ప్రాజెక్టు పనులు ఎప్పటి లోపు పూర్తి అవుతాయని ప్రశ్నించారు. ప్రాజెక్టుతో ఘట్కేసర్ తో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా వాసులకు ఉద్యోగాలు ,ఉపాధి,ప్రాంతం అభివృద్ధి చెందుతుంది ఆశాభావం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రాజెక్టు నిర్మాణం కోసం పూర్తి నిధులను మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ కోరారు. ఈ ప్రాజెక్టును ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో వెల్లడించాలి అన్నారు. కేంద్రం బడ్జెట్ లో ప్రాజెక్టు కోసం కేటాయించిన నిధుల వివరాలతో పాటు , పూర్తి చేయడానికి కావలసిన నిధులు ఎన్నో తెలపాలి అని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిధులు వెచ్చించనున్నట్లు కేంద్రానికి ఏమైనా హామీ ఇచ్చిందా..? అని ప్రశ్నించారు. చామల ప్రశ్నలకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానం 1:2 నిష్పత్తిలో రైల్వే మంత్రిత్వశాఖ తెలంగాణ ప్రభుత్వం 2016 లో ఒప్పందం కుదుర్చుకుందని ఆ క్రమంలో ఎంఎంటిఎస్ ప్రాజెక్టు ప్రారంభించింది అని వివరించారు.రూ 279 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇంకా చెల్లించలేదని అశ్విని వైష్ణవ్ సమాధానం ఇచ్చారు.ఘట్కేసర్ నుంచి యాదగిరిగుట్ట వరకు ఎంఎంటిఎస్ ప్రాజెక్టుకు 2016లో కేంద్రం నిధులు మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు చెల్లించకపోవడంతో ప్రాజెక్టు పెండింగ్ లో ఉందని కేంద్ర మంత్రి తెలిపారు. ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వమే పూర్తి నిధులతో ఘట్కేసర్ యాదగిరిగుట్ట ఎంఎంటిఎస్ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలీ అని విజ్ఞప్తి చేశారు.

# అంబేద్కర్ నగరంలోని గరీబ్ బస్తి వాసులకు పట్టాలు ఇవ్వాలని గద్ద వెంకటేశ్వర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ డిమాండ్ చేశారు



**తెలంగాణ సేన :** నర్సంపేట తహసిల్దార్ కార్యాలయం పాతవద్ద నిర్వహించి రిలే దీక్షలు 10 రోజు చేరుకోవడం జరిగింది దీక్షకి సభాధ్యక్షు లుగా. కమిటీ నగర అధ్యక్షులు జలగం రమేష్ %ణదీణూా% జిల్లా అధ్యక్షులు నిర్వహించగా ముఖ్య అతిధులుగా గద్ద వెంకటేశ్వర్లు అసిస్టెంట్ ప్రొఫెసర్ దళిత ప్రజాసంఘాల జేఏసీ కన్వీనర్ దళితరత్న కల్లేపల్లిప్రణయ్ దీప్ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ ప్రతినిధి వరంగల్ జిల్లా అధ్యక్షుడు అందే రవిప్రజా దండోరా వ్యవస్థాపక జాతీయ నాయకుడు మాదిగతడుగుల విజయ్ మాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ నగరంలోని గరీబస్తీ నిలువ నీడలేని గుడిసె వాసులకు కరెంటు సౌకర్యం కల్పించాలి. గుడిసెలకు పట్టాలుఇచ్చికాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి నర్సంపేట పట్టణంలో నిలువ నీడలేని వందలాదిమంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు ఏర్పరచుకొని నాలుగు సంవత్సరాలుగా కావస్తుంది. కాలనీలో కనీస సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులు వెంటనే గుర్తించి కాలనీకి సౌకర్యం కల్పించాలి కరెంటు మంచినీళ్లు రోడ్లు డ్రైనేజీ తదితర తదితర సౌకర్యాలు కల్పించకపోవడం అన్యాయం అన్నారు.గుడిసె వాసుల పోరాటానికి మా పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుంది. ప్రత్యక్ష పోరాటాల్లో అండగా ఉండి పోరాటం చేస్తాం అని అన్నారు అంబేద్కర్ నగరంలోని గరీబ్ బస్తి లో గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వ భూములు రక్షించి పేదలస్వాధీనంలోనిప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేకపోతే పేదల పోరాటాలు రాజకీయాలకతీతంగా ఉధృతం అవుతాయని తెలిపారు. వరంగల్ రోడ్ లోని 813 సర్వేనెంబర్ పట్టణ శివారులో గత నాలుగు సంవత్సరాల క్రితం ఏర్పడిన అంబేద్కర్ నగర గరీబస్తికాలనీవాసులకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు వీధిలైట్లు త్రాగునీటి సౌకర్యం రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షల్లో కూర్చున్న సారమ్మ సరోజన స్వరూప జయ శారద శ్రీకాంత్ చారి సుధాకర్ఉప్పన్నరాములు సమ్మక్కసరస్వతి సుధారాణి స్వరూప నిర్మల వనజ నాగలక్ష్మి రాజమణి చక్రపాణి వేణు సుధాకర్ శ్రీకాంత్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చీఫ్ సోనియా గాంధీతో భువనగిరి ఎంపీ చామాల




**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 3 :** కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ చైర్మన్ సోనియాగాంధీని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సెంట్రల్ హాల్ లో కాంగ్రెస్ పార్లమెంట్ పార్టీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంట్ పార్టీ చైర్మెన్ సోనియా గాంధీ పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్యసభ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున్ ఖర్గే , లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ , కాంగ్రెస్ పాలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ , ముఖ్య విప్ కొడుకున్నీల్ సురేష్ పాల్గొన్నారు.

## సీఎం తో పాటు మంత్రి ఎంపీ ఎమ్మెల్యేల చిత్రపటాలకు క్షీరాభిషేకం



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 3 :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని మండలంలోని తుక్కాపురం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కుల ఉప్పలయ్య యాదవ్ ప్రారంభించారు. తెల్లరేషన్ కార్డు కలిగిన నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఈరోజు బియ్యం పంపిణీ చేశారు.దేశంలో ఏ రాష్ట్రం లో లేని విధంగా తెలంగాణలో పేదలకు సన్న బియ్యం పంపిణి చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, సివిల్ సప్లై మంత్రి వర్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ ఏడుమేకల మహేష్ యాదవ్, జనగాం యాదయ్య,జనగాం సత్తయ్య, నల్లమాస రవి, రాసాల వెంకటేష్, ముంత రాజు, రాసాల కొండల్, జనగాం పాండు, గడసందుల నర్సింహా, సంపంగి అర్జున్,ఎదునూరి శ్రవణ్ జనగాం నరేష్,రాసాల భూలోకం,పాశం జహంగీర్, కొసన భిక్షపతి, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారిగా ఏనుగు శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ సేన :** ఆదిలాబాద్ జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా ఏనుగు శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఆయన జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ జన్మదిన వేడుకలు



**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రెండవ వార్డు క్యాసారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ జన్మదినం సందర్భంగా గురువారం గజ్వేల్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మోహన్నగారి రాజు, కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ ఆధ్వర్యంలో కప్ప భాస్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించిన అనంతరం మోహన్నగారి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ కు మంచి రాజకీయ భవిష్యత్తు ఉన్నదని, కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న కప్ప భాస్కర్ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అధిరోహించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది అని అన్నారు, ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,గజ్వేల్ పట్టణ పద్మశాలి సంఘం యువజన విభాగం అధ్యక్షుడు ప్రేమ్ కుమార్,సమీర్,రాజు,చింటూ,కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదో షెడ్యూల్లోకి గోర్ బోలి భాష



**మహబుబాబాద్, తెలంగాణ సేన :** తక్షణమే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బంజారాలు 13 కోట్ల మంది మాట్లాడుతున్నటువంటి బంజారా భాషను ఎనిమిదో షెడ్యూల్ లోకి తక్షణమే చేర్చాలని, లంబాడి హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ బోడ లక్ష్మణ్ నాయక్ అన్నారు. ఈరోజు జిల్లా అధ్యక్షులు అంగోత్ చందులాల్ అధ్యక్షతన జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా స్థాయి విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా లంబాడి హక్కుల పోరాట సమితి లంబాడీల లో రాజకీయ సామాజిక ఆర్థిక అంశాలపై చేసిన పోరాటాల ఫలితంగానే అనేక హక్కులు గిరిజనులకు లభించాయని రాష్ట్రంలో 3000 పైగా తండాలను గ్రామపంచాయతీలుగా చేయడంలో సంఘం విజయం సాధించిందని, గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుండి నుండి 10% చేయడంలో సంఘం కీలకపాత్ర పోషించిందని అదేవిధంగా ప్రస్తుతం దేశవ్యాప్తంగా బంజారాలందరినీ ఒకే తాటిపై తీసుకువచ్చి దేశవ్యాప్తంగా బంజారాలను ఎనిమిదో షెడ్యూల్లోకి భాషను చేర్పించడం ద్వారా బంజారాల ఐక్యతను చాటాలని అదేవిధంగా రాబోయే కాలంలో సంఘం సాధించిన విజయాలతో పోరాటంతో స్ఫూర్తిని తీసుకొని భవిష్యత్తులో తండాలను ప్రత్యేక రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించడంలో సంఘం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తుందని అందుకు సంఘం నిర్మాణం ప్రతి తండాలో నిర్మాణం చేసుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు. ఈ సందర్భంగా గోర్ బోలి భాషను ఎనిమిదో షెడ్యూల్లోకి చేర్చుతూ అసెంబ్లీ తీసుకున్న నిర్ణయం పట్ల జాతీయ అధ్యక్షులు తేజవత్ బెల్లయ్య నాయక్ నాయకత్వంను అభినందిస్తూ వారి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా రామ్మూర్తి నాయక్, జిల్లా నాయకులు భూక్యా రమేష్ మూడు రవి అజ్మీర శీను తేజవత్ మంగీలాల్ అజ్మీర వెంకన్న కూన్సత్ దేవేందర్ బోడ చందు వీరన్న బానోత్ పవన్ తదితరులు పాల్గొన్నారు.ద

## మండల ప్రజా పరిషత్ కార్యాలయాలను, రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ తెలంగాణ సేన దంతాలపల్లి/చిన్నగూడురు :** గురువారం దంతాలపల్లి, చిన్న గూడురు మండలాలలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని, రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ యువ శక్తి పథకం ద్వారా ఆన్లైన్లో, ఆఫ్ లైన్ లో వచ్చిన దరఖాస్తు వివరాలను పరిశీలించారు. విద్యార్థులకు కావాల్సిన ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం దంతాలపల్లి ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు.అదేవిధంగా దంతాలపల్లి, చిన్నగూడురు మండలాలలోని బీరిశెట్టిగూడెం, జయ్యారంలో రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీని పరిశీలించారు. రేషన్ దుకాణం ద్వారా పంపిణీ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. సన్న బియ్యం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ కోటాకు అనుగుణంగా బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. స్టాక్ రిజిష్టర్ ను తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో మండల ప్రజా పరిషత్ అధికారులు, తహసీల్దార్లు, పౌరసరఫరాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరమ శివుడు.. పంచముఖుడు

ఇన్ఫోగ్రాఫిక్



శివుడి రూపాల్లో పంచముఖ స్వరూపం ఒకటి. మామూలుకు భిన్నంగా ఉండే ఈ ఐదు ముఖాల శివుడి రూపం పంచభూతాలకు ప్రతీక. ఇవి శివుడి పంచకృత్యాలైన.. సృష్టి, స్థితి, లయ, తిరోధాన, అనుగ్రహాలను సూచిస్తాయి. అందుకే శివుణ్ని పంచముఖుడు, పంచవక్త్రుడు అని పిలుస్తారు. ఆదిదేవుడి ఐదు ముఖాల విశేషాలను తెలుసుకుందాం.

### సద్యో జాత

అప్పుడే పుట్టిన అని ఈ పదానికి అర్థం. ఇది పశ్చిమ దిశను చూస్తున్నట్టుగా ఉంటుంది. భూ (పృథ్వీ) తత్వానికి సంకేతం. మనిషి సహా మన చుట్టూ ఉన్న కదిలేదీ, కదలనిదీ అయిన సర్వ సృష్టికీ శివుడే మూలం. ప్రకృతిలోనూ, ప్రాణుల్లోనూ ఉన్నది ఈశ్వరుడే. ఈ సృష్టినీ, అందులోని జీవాన్నీ సమతూకంలో ఉంచేదీ మహేశ్వరుడే.

### వామదేవజి

వామ అంటే ఉత్తర, అందమైన అని అర్థాలు. అలా ఉత్తర దిశగా చూసే ముఖం వామదేవ. ఈ రూపంలో శివుడు సృష్టిని రక్షిస్తాడు. ఇది నీటికి సంకేతం. మన శ్వాసక్రియ, జీర్ణక్రియకు శక్తిని అందించేదీ ఆయనే. జీవులన్నిటికీ ప్రాణావసరమైన గాలి, నీరు, ఆహారం అందించి బతుకును సుసాధ్యం చేసేది కూడా పరమశివుడే.

### అఘోర

ఇది దక్షిణ దిక్కుకేసి చూస్తూ ఉంటుంది. అగ్నికి గుర్తు. విశ్వాన్ని సృష్టించిన విశ్వనాథుడే సర్వాన్నీ నాశనం చేస్తాడు. తనలో కలిపేసుకుంటాడు. అలా సృష్టి చక్రాన్ని తన నియంత్రణలో ఉంచుకుంటాడు. అంటే సృష్టించేదీ, రక్షించేదీ తానే%ా% ముగించేదీ తానే. అఘోర రూపం శివుణ్ని లయకారుడిగా చూపుతుంది. జీవితంలో మార్పు తప్పదని సూచిస్తుంది.


### తత్పురుషజి

ఈ ముఖం తూర్పు దిశగా మళ్లి ఉంటుంది. ఇది తిరోధాన కృత్యానికి సంకేతం. అంటే శివుడే శాశ్వతుడు మనం అనిత్యులం అని తెలుసుకోకుండా మాయలో పడేసేదీ ఆయనే అని తిరోధాన పదానికి అర్థం. ఈ రూపం వాయు తత్వానికి సూచిక. సృష్టికర్త అయిన శివుడే సృష్టిని తన మాయలో మునిగేలా చేసి, జీవులు తమ నిజ స్వరూపం గానీ, పరమశివుడి ఉనికిని గానీ తెలుసుకోకుండా చేస్తున్నాడు. అది తెలుసుకున్న నాడు మోక్షం సిద్ధిస్తుంది.

### ఈశాన

సృష్టి మొత్తానికీ అధిపతి ఈశ్వరుడే అని దీని అర్థం. పైకి చూస్తున్నట్టు ఉండే ముఖం ఈశాన స్వరూపం. ఆకాశ తత్వానికి ప్రతీక అయిన ఈ రూపం శివుడి అనుగ్రహ కృత్యాన్ని సూచిస్తుంది. సృష్టిలో సత్యం, అత్యున్నత జ్ఞానానికి నిలయం తానే అని శివుడు ఈ రూపం ద్వారా తెలియజేస్తాడు. అలా మనల్ని అనుగ్రహిస్తాడు. ఆయన అనుగ్రహం లేకుంటే మనకు ప్రశాంతత, జనన మరణ చక్రం నుంచి విముక్తి లభించవు.

## పొగ తాగడం మానేసిన నెల రోజుల్లోగా శరీరంలో సంభవించే అద్భుతమైన మార్పులు ఇవే..!



పొగ తాగడం ఆరోగ్యానికి హానికరం అన్న సంగతి అందరికీ తెలిసిందే. పొగ తాగడం వల్ల అనేక దుష్పరిణామాలు ఎదురవుతాయి. శరీరంపై తీవ్రమైన నెగెటివ్ ప్రభావం పడుతుంది. అనేక వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా గుండె జబ్బులు, క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. పొగ తాగడం వల్ల చాలా మంది గుండె పోటు, క్యాన్సర్‌తో మరణిస్తున్నారు. ఏటా వీరి సంఖ్య కూడా పెరుగుతోంది. అయితే పొగ తాగడం వల్ల తాగేవారికే కాకుండా వారి పక్కన ఉన్న వారికి కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. ఊపిరితిత్తుల్లో వ్యర్థాలు చేరి క్యాన్సర్ కు కారణం అవుతాయి. కనుక పొగ తాగడం అన్న అలవాటును మానుకోవాల్సి ఉంటుంది. అయితే పొగ తాగడాన్ని మానుకుంటే నెల రోజుల్లోనే శరీరంలో అద్భుతమైన మార్పులు వస్తాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.

### గుండె పోటు రాదు..

పొగ తాగడం మానేసిన వారిలో బీపీ గణనీయంగా తగ్గుతుంది. గుండె కొట్టుకునే వేగం కూడా తగ్గుతుంది. పొగ తాగడం మానేసిన ఏడాదిలోగా గుండె పోటు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. హృదయ సంబంధిత వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పొగ తాగడం మానేసిన కొన్ని వారాల్లోగా ఊపిరితిత్తులు పూర్తిగా రికవర్ అయ్యే చాన్సులు ఉంటాయి. ఊపిరితిత్తుల్లో ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దగ్గు, ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. పొగ తాగే వారిలో చాలా మందికి వాసన, రుచి సరిగ్గా తెలియవు. నాసికా రంధ్రాలు, రుచి కళికలు సరిగ్గా పనిచేయవు. కానీ పొగ తాగడం మానేసిన కొద్ది రోజులకు మళ్లీ ఎప్పటిలా అవి పని చేస్తాయి. దీంతో ఆహారం మీద దృష్టి పెడతారు. అలాగే వాసనలకు ప్రభావితం అవుతారు.

### క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది..

పొగ తాగడం వల్ల నోరు, ఆహార నాళం, ఊపిరితిత్తుల క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. కానీ పొగ తాగడం మానేస్తే క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. శరీరంలో ఏవైనా చిన్నపాటి క్యాన్సర్ కణాలు ఉన్నా కూడా తొలగిపోతాయి. మంచి బలవర్ధకమైన ఆహారం తింటే క్యాన్సర్ కణాలను శరీరం నాశనం చేస్తుంది. దీంతో క్యాన్సర్ బారి నుంచి తప్పించుకోవచ్చు. పొగ తాగడం వల్ల దంతాలు, చిగుళ్లు తమ సహజసిద్ధమైన రంగును కోల్పోయి నల్లగా మారుతాయి. అలాగే నోట్లో బ్యాక్టీరియా చేరి నోటి దుర్వాసన వస్తుంది. నోటి క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా ఉంటాయి. కానీ పొగ తాగడం మానేస్తే ఈ సమస్యలన్నింటి నుంచి తప్పించుకోవచ్చు. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. నోటి దుర్వాసనకు అడ్డుకట్ట వేయవచ్చు.

### రోగ నిరోధక వ్యవస్థకు..

పొగ తాగడం వల్ల వృద్ధాప్య ఛాయలు త్వరగా వస్తాయి. దీంతో చిన్న వయస్సులోనే వృద్ధుల్లా కనిపిస్తారు. అదే పొగ తాగడం మానేస్తే చర్మం లోపల ఉండే వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో చర్మం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు పోయి చర్మం కాంతివంతంగా కనిపిస్తుంది. తిరిగి యవ్వనంగా మారుతారు. పొగ తాగడం వల్ల రోగ నిరోధక వ్యవస్థపై కూడా ప్రభావం పడుతుంది. దీంతో ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఫలితంగా దగ్గు, జలుబు తరచూ వస్తుంటాయి. అయితే పొగ తాగడం మానేస్తే రోగ నిరోధక వ్యవస్థ కూడా మెరుగ్గా పనిచేస్తుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. ఇలా పొగ తాగడం మానేసిన నెల రోజుల్లోగా మీరు అద్భుతమైన మార్పులను మీ శరీరంలో గమనించవచ్చు.

## హెచ్ సి యు విద్యార్థులపై లాఠి చార్జ్ ఖండించిన సంఘాలు



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** లమా ఖాన్ లో మహిళా సంఘాలు, ట్రాన్స్ జెండర్ జెఎసి నుండి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి ఖండిస్తూ సమావేశం జరిగింది.. 1973లో ఇందిరా గాంధీ ప్రత్యేక చట్టం ద్వారా 2300 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి దారా దత్తం చేశారు. ఇందులో 400 ఎకరాలు చంద్రబాబు నాయుడు ఐ ఎన్ జి భారతకు అప్పగించగా తర్వాత వచ్చిన వైఎస్ ప్రభుత్వం దాన్ని అక్రమం అని కోర్టులో వేశాడు. ఈ మధ్యనే 2024లో ఈ భూమి ప్రభుత్వానికి చెందిందే అని కోర్టు ఆర్డర్ రావడంతో రేవంత్ ప్రభుత్వం ఈ భూములను ఆక్రమించు కొనడానికి మొన్న ఆదివారం బుల్డోజర్లతో అక్కడ చెట్లను తొలగిస్తుండగా విద్యార్థులు దీన్ని తీవ్రంగా నిర సించారు. అమ్మాయిల బట్టలు లాగి కొట్టగా, ఎంతమంది గాయపడ్డారు.దీన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రభుత్వ చర్యలు ఖండిస్తూ సమావేశం తీర్మానం చేయడం జరిగింది. వెంటనే పోలీసులను యూనివర్సిటీ నుండి పంపించి వేయాలని, బుల్డోజర్లతో జీవవైవిద్యాన్ని నాశనం చేయడం కరెక్ట్ కాదని ఈ 400 ఎకరాలు విశ్వవిద్యాలయ కొరకు మాత్రమే వాడాలని సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాలు, వ్యక్తులు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశంలో విద్యార్థులు పాల్గొని విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. ఆకాష్, త్రివేణి తమ పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదని తెలిపారు. సీఎంఎస్ నుంచి జ్యోతి, పిఓడబ్ల్యూ నుంచి సంధ్య, స్వతంత్ర జర్నలిస్టు సజయ, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె. శ్రీనివాస్, రమా మేల్కోటే, హైకోర్టులో పిటిషన్ వేసిన పర్యావరణవేత్త బాబురావు గారు , వీక్షణం నుండి వేణుగోపాల్ తదితరులు పాల్గొని విద్యార్థుల పోరాటానికి మద్దతు తెలిపారు.

## కోర్టుకు హాజరవుతారా జైలుకు పంపమంటారా?



**తెలంగాణ సేన న్యూస్ :** సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం మధ్యాహ్నం వరకు కోర్టులో ఉండాలంటూ ఆదేశాలు హైకోర్టు కోర్టు ఆర్డర్ ఇల్లీగల్ అంటూ బాధితురాలిపై క్రిమినల్ కేసు నమోదు చేయించిన జిల్లా కలెక్టర్ తనకున్న అధికారాన్ని ఉపయోగించి బాధితురాలిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించడన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం తన ఇల్లు మిడ్ మానేరులో పోయిందని ఆర్అండ్ఆర్ చట్టం ప్రకారం తనకు పునరావాసం కల్పించాలంటూ హైకోర్టును ఆశ్రయించిన రాజన్నసిరిసిల్ల జిల్లా అనుపురం గ్రామానికి చెందిన వనపట్ల కవిత అనే నిర్వాసితురాలు సుదీర్ఘ కాలం విచారణ అనంతరం కవితకు అర్అండ్ఆర్ ప్యాకేజి ప్రకారం పునరావాసం కల్పించాలని తీర్పునిచ్చిన న్యాయస్థానం కోర్టు తీర్పు తీర్పు మేరకు తనకు పునరావాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ ను కోరిన బాధితురాలు కోర్టును తప్పుతోవ పట్టించి ఇల్లీగల్ ఆర్డర్ తీసుకొచ్చారన్న అభియోగంతో పిటిషనర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని వేములవాడ ఆర్డీవోకు లిఖితపూర్వక ఆదేశాలు ఇచ్చిన కలెక్టర్ కలెక్టర్ ఆదేశాలతో బాధితురాలు కవితపై క్రిమినల్ కేసు నమోదు చేసిన పోలీసులు తనకు జరిగిన అన్యాయంపై తిరిగి న్యాయస్థానాన్ని ఆశ్రయించిన కవిత కోర్టు తీర్పును ధిక్కరించండమే కాకుండా అధికార దుర్వినియోగానికి పాల్పడి కేసు నమోదు చేయడంపై సీరియస్ అయిన హైకోర్టు కలెక్టర్ ను కోర్టుకు అటెండ్ కావాలని ఆదేశాలిచ్చిన న్యాయమూర్తి నిన్న ఉదయం కోర్ట్ కి హాజరు కావాల్సి ఉండగా గైర్హాజరైన కలెక్టర్, మధ్యాహ్నం వరకు కోర్టులో ఉండకపోతే జైలుకు పంపుతామని ప్రభుత్వ తరపు న్యాయవాదికి చెప్పిన న్యాయమూర్తి మధ్యాహ్నం కోర్టుకు హాజరైన కలెక్టర్, 2 గంటల పాటు కోర్టులో నిల్చోపెట్టి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి న్యాయస్థానం ఇచ్చిన తీర్పు తప్పు అని ఎలా అంటారు, బాధితురాలిపై కేసు ఎలా నమోదు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన హైకోర్టు కోర్టు ధిక్కరణ కింద జైలుకు వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారా అంటూ కలెక్టర్ ను అడిగిన న్యాయస్థానం తాము మాట్లాడిన మాటలు తప్పేనని ఒప్పుకొని బేషరతు క్షమాపణ కోరిన కలెక్టర్.

## శుభ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కొత్తగూడ తెలంగాణ సేన న్యూస్ :** ఈరోజు వేలుబెల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డ్ నెంబర్ భూక్య సరోజన బాలు చిన్న కుమారుడైన ముఖ్య సురేష్ వాసవి రిసెప్షన్ హాజరైన జిల్లా నాయకులు లావణ్య వెంకన్న మరియు వేలు బెల్లి మాజీసర్పంచ్ వజ్జ వెంకటలక్ష్మి సురేందర్ గార్లు మరియు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు చెన్నూరి మహేందర్ వేలు బెల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు అల్లాడి రాజు యూత్ అధ్యక్షుడు కే సునీల్ యూత్ కార్యదర్శి కె రమేష్ సీనియర్ నాయకులు మోకాళ్ళ బుచ్చి రాములు కొక్కు సంపత్ కే రాజు జి భాస్కర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మిడ్జిల్‌లో పశువుల సంత ప్రారంభం



**తెలంగాణ సేన న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో నూతనంగా ఈరోజు పశువుల సంత మార్కెట్ ను బాదేపల్లి చైర్పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి. బాల్రెడ్డి కలిసి ప్రారంభించారు. ఇటీవల నిర్వహించిన తైబజార్ వేళము అశోక్ కుమార్ సొంతం చేసుకున్నాడు ఈరోజు సంతను ప్రారంభించడంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరుడికి నివాళులు అర్పించిన

### అందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్



**తెలంగాణ సేన న్యూస్ :** అందోల్ నియోజకవర్గం తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 98వ జయంతి సభలో తెలంగాణ భవన్ లో పాల్గొని నివాళులర్పించిన ఆందోల్ మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్. ఈ సభలో వారు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య కురుమ జాతిలో తొలి అమరుడు అన్నారు, వెట్టి చాకిరిపై తిరగబడ్డ ఫిరంగి అని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వారి పోరాటాలు మనకు స్ఫూర్తిదాయకమన్నారు. వారి త్యాగాలపలమే ఈనాటి తెలంగాణ అలనాటి వారి స్మృతులను గుర్తు చేసుకొని నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం నాయకులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పి ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ కురుమ, సంగారెడ్డి జిల్లా కురుమ యువత ప్రధాన కార్యదర్శి, మునిపల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి పాండు కురుమ, నాయకులు పెద్ద గొల్ల అంజన్న కురుమ, పెద్ద గొల్ల రాములు కురుమ, యాద గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్, తెలంగాణ సేన ఏప్రిల్.03 :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని మహుబుబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిదిగా పాల్గొని రెవెన్యు అదనపు కలెక్టర్ కె. వీరబ్రహ్మచారీ, ఇతర అధికారులతో కలిసి దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని ప్రశంసించారు. వెట్టి చాకిరీ, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి బి. నరసింహస్వామి, మైనారిటీ, ఎస్.సి సంక్షేమ శాఖ అధికారులు బి.శ్రీనివాస రావు, శ్రీనివాస్, బి.సి కుల సంఘాల ప్రతినిధులు, పయ్యావుల మల్లయ్య.తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**తెలంగాణ సేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్ మాతృమూర్తి స్వర్గీయ నేతి అనసూయ వర్ధంతి సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, అందులో భాగంగా మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, భద్రయ్య,నాగేందర్, దొంతుల సత్యనారాయణ, నాగేంద్రం, అయిత సత్యనారాయణ, నోముల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర శాఖ పిలుపు హెచ్ సి యు హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ ముట్టడి




**తెలంగాణ సేన మహబూబ్ నగర్ న్యూస్ :** ఏబీవీపీ మిడ్జిల్ శాఖ ఏబివిపి నాయకులు ముందస్తు అరెస్టు చేశారు. హైదరాబాద్ సీయూ యూనివర్సిటీ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని విద్యార్థుల హక్కులను కాలరాసే విధంగా జీవోలు జారీ చేశారని వాటిని వెంటనే తీసుకోవాలి. ఈ సందర్భంగా వడ్డె శేఖర్ మాట్లాడుతూ ఇటీవలనే కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి యూనివర్సిటీ భూముల్లో కబ్జాలు గుర్తైతున్నావని ప్రజాపాలనలో విద్యార్థులు నిరుద్యోగులు ప్రజలు ప్రశాంతంగా జీవించలేకపోతున్నారని విద్యార్థుల హక్కుల కాలరాసే విధంగా విద్యార్థులకు ఉపయోగపడేవాటి బయో డైవర్సిటీ యూనివర్సిటీలో 100 ఎకరాల హైకోర్టు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విద్యార్థులకు ఎన్నో నిరసనలు వ్యక్తం చేసిన పట్టించుకోలేదు ప్రస్తుతం హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ఆక్రమించి కార్పోరేటి కరణ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంచర్లు చేసి సొమ్ము చేసుకోవాలని చూస్తుంది ఈ భూముల్లో ఎన్నో రకాల పక్షులు జంతువులు ఉన్నాయి. వాటి ప్రాణం తీసుకున్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అలాగే విద్యార్థులు యూనివర్సిటీ భూములు యూనివర్సిటీకి చెందాలని ధర్నాలు చేస్తుంటే హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు చూడకుండా విచక్షణ రహితంగా దాడి లాటి చార్జి చేయడం సిగ్గుమలి చర్య అని ఏబీవీపీ ఖండిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం అమ్మాలని చూస్తున్న భూములు వెంటనే వెనక్కి యూనివర్సిటీకి కేటాయించాలని లాంటి చార్జి చేసిన విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని విద్యార్థుల పైన పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మణికాంత్ చింటూ రంజిత్ పవన్ ఆనంద్ పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల, తెలంగాణ సేన న్యూస్ :** జనంపల్లి అనిరుధ్ రెడ్డి నేడు బాలానగర్ మండలంలోని హేమాజీపూర్, నెలబండ తాండ,బిల్డింగ్ తాండ, లింగారం, గాంధి పాలెం,గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర చేశారు.సందర్భంగా గ్రామంలో పాదయాత్రగా వెళ్లి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.

## విద్యార్థుల ఉద్యమానికి మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్



**అందోల్, తెలంగాణ సేన న్యూస్ :** యూనివర్సిటీ భూముల్ని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెటట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనుక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తెలిపారు.తమ భూమిని కాపాడుకోవడానికి సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పోరాటం చేస్తుంటే, ప్రభుత్వం నిర్ణయాన్ని నిరసిస్తూ నిరసన తెలియజేస్తుంటే పోలీసు బలగాలతో వారిపై లాఠీచార్జి చేసి చితకబాదడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. సమస్య మూలాలను అర్థం చేసుకోకుండా విద్యార్థుల పట్ల కర్కషంగా వ్యవహరిస్తే ఆ విద్యార్థులే ఈ ప్రభుత్వాన్ని కూలదోస్తారు అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలని గుర్తు చేస్తున్నాను. రాహుల్ గాంధీ గారు గతంలో అనేకమార్లు సెంట్రల్ యూనివర్సిటీకి వచ్చి విద్యార్థుల ఉద్యమానికి మద్దతు పలికారు, విద్యార్థులు చేస్తున్న పోరాటం సరైనదే అంటూ ఆనాటి ప్రభుత్వాన్ని నిలదీశారు, మరి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకం గురించి రాహుల్ గాంధీ ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.

# అమ్మాయీ ఈ రెక్కలున్నాయా..?!



మహిళంటే ఆకాశంలో సగం.. అవకాశాల్లో సగం.. ఇవన్నీ పాత ముచ్చట్లు! నేటి మహిళ అంటే ఓ గేమ్‌చేంజర్. పాలసీ డిసైడర్. అమ్మగా లాలించడమూ తెలుసు.. అమ్మోరులా చెండాడటమూ తెలుసు! ఆమె సమర్థతకు అధికారం తోడైతే.. అద్భుతాలు ఆవిష్కృతం అవుతాయని నిరూపిస్తున్న వారెందరో! అటువంటి మహిళామూర్తులకు 'జిందగీ' తరఫున మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సందర్భంగా ప్రజారక్షణ విభాగంలో పనిచేసిన కొందరి విజయ వీరగాథలు మీకోసం. గువ్వలా ఎగరాలనీ నింగిని తాకాలనీ ఆశపడే ఆడపిల్లలెందరో. చదువులో ర్యాంకులు, కళాశాలలో పట్టాలు మొట్టమొదట ఒడిసి పట్టేదీ వాళ్లే. ముద్దార నేర్పిస్తే ముదితలు నేర్వలేని విద్య లేదని కవీంద్రులు చెప్పిన మాట అక్షర సత్యమే. అయితే జీవితం అన్నిటినీ ముద్దుగా నేర్పదు. పడేశాకే పరుగెలా పెట్టాలో చెబుతుంది. చిన్ననాటి ఆ విషయాన్ని పెద్దయ్యాక కూడా గుర్తుంచుకోవాలి. మనకెదురయ్యే సవాళ్లను ఒడుపుగా అధిగమించడం తెలుసుకోవాలి. విద్యాలయం బయటికొచ్చాక కావాల్సిన నైపుణ్యాలు వేరు. అవే బతుకు పోటీలో ర్యాంకుల్ని కట్టబెడతాయి. ఆకాశపుటంచులు అందుకొనేందుకు రెక్కలవుతాయి. ఎదగాలన్న కోరిక ఉన్న ఆడపిల్లగా, మరి మీకున్నాయా ఆ రెక్కలు!

### ధైర్యమే ఆభరణం

ఉద్యోగం, వ్యాపారం మనం ఎంచుకున్న వృత్తి ఏదైనా సరే పని చేసేటప్పుడు కాన్ఫిడెంట్‌గా కనిపించడం చాలా ముఖ్యం. అప్పుడే ఎదుటివారు మనల్ని నమ్మగలుగుతారు. మనం ఎంత సమర్థులమైనా సరే, అది మన మాటలో, హావభావాల్లో సుస్పష్టంగా కనిపించకపోతే మనం ఆ పనిలో విజయాన్ని సాధించడం కష్టమవుతుంది. ముఖ్యంగా ఆఫీసుల్లో పెద్ద ప్రాజెక్టులు, వ్యాపారాల్లో పెద్దమొత్తంలో సొమ్ములు మనచేతిలో పెట్టాలంటే మనం అందుకు తగ్గ మనిషిలా అనిపించాలి, అలాగే కనిపించాలి. అందుకు ముందుగా మనల్ని మనం నమ్మడం ముఖ్యం. మన సమర్థతకు మనమే కొన్ని పరీక్షలు పెట్టుకుంటూ వాటిని దాటుతూ వెళితే మన మీద మనకు భరోసా వస్తుంది. ఎన్ని పరీక్షలు ఎదుర్కొంటే అంత గట్టిపడతాం. అదే మనల్ని మరోమెట్టు ఎక్కేలా చేస్తుంది. అందుకే గడపదాటే ముందు తప్పనిసరిగా ధరించాల్సిన ఆభరణాల్లో ధైర్యాన్నీ చేర్చుకోవాలి.

### సామర్థ్యాలు పెంచుకోండి

పుస్తకం చదవాలంటే ముందు మనం అక్షరం నేర్వాలి. అలాగే వృత్తిలో రాణించాలంటే కొన్ని నైపుణ్యాలు పెంచుకోవాలి. ఇంగ్లిష్ అవసరం అయినచోట దాన్ని స్పష్టంగా ఆత్మవిశ్వాసంతో మాట్లాడగలిగేలా సాధన చేయాలి. దానిమీద పట్టు సాధించాలి. మనమేంటో ఎదుటివాళ్లకు తెలియజేసేది మన మాటే. అందులో తడబడ్డామంటే ఎంత సబ్జెక్ట్ ఉన్నా అవతలి మనుషులకు అది తెలిసే అవకాశం లేదు. అలాగే చదువు పూర్తయ్యాక ఆఫీసులో పనిచేయడానికి కొన్ని కంప్యూటర్ లాంగ్వేజ్‌లు అవసరం అవుతాయి. కొన్ని ప్రాజెక్టులు పూర్తిచేయాల్సి ఉంటుంది. వాటిని ప్రాక్టికల్ పద్ధతిలో పూర్తిచేసి బయటికి వస్తే సులభంగా ఉద్యోగ వ్యాపారాల్లో రాణించవచ్చు. అక్కడి యుద్ధానికి ఇవే ప్రధానమైన ఆయుధాలు మరి!

### మార్పునకు సిద్ధంగా

ఎవరైనా కంఫర్ట్‌జోన్ నుంచి బయటికి రావడానికి అంతగా ఇష్టపడరు. కానీ దాన్నుంచి బయటపడి కాస్త రిస్క్ తీసుకోగలిగిన వాళ్లే విజయం సాధించిన వాళ్లలో ముందు ఉంటారన్నది తిరుగులేని నిజం. ఆడపిల్లలమంటూ అనవసరమైన అడ్డుగోడలు పెట్టుకోకుండా, కాస్త ముందుకువచ్చి పనుల్లో భాగస్వాముల కాగలిగితే ముఖ్యమైన వ్యక్తులుగా మీకు తప్పకుండా గుర్తింపు లభిస్తుంది. మనకు చేతగాని విషయాన్ని చూసి నేర్చుకోవడం, చేతనైన పనిని చొరవగా తీసుకోవడం రెండూ ఇక్కడ ముఖ్యమే. అలా కాకుండా, మనకు తెలిసిన పనిని కాస్త అలవాటైన చోటే ఉండి చేయాలనుకుంటే మనల్ని మనం ఎదుగుదలకు దూరం చేసుకున్నట్టే. ఇప్పుడు మీరు కూర్చున్న చోటు కూడా అంతకుముందు మీకు కొత్తదే అన్న విషయాన్ని ఎప్పుడూ గుర్తుంచుకోవాలి.

### గాసిప్ ఓ నెగెటివ్

గాసిపింగ్ అన్నది ఓ నెగెటివ్ వైబ్రేషన్ అంటాడు 'గుడ్ వైబ్స్' పుస్తక రచయిత వెక్స్ కింగ్. ఒక మనిషిని చూస్తే లేదా వాళ్ల చుట్టుపక్కల ఉంటే ఎలాంటి అనుభూతి కలుగుతుంది అనేదే వైబ్ అన్నమాట. అక్కడ మంచి వైబ్ ఉంది బ్రో అని కొన్ని ప్రదేశాల గురించి చెప్పినా అదే అర్థం. మనం తినే ఆహారానికీ, మన ఆలోచనలకూ కూడా ఈ వైబ్ ఉంటుందంటాడు రచయిత. అందులో, గాసిప్.. అంటే ఒకరి గురించి లేనిపోనివి మాట్లాడుతూ ఉండటం, ప్రచారం చేయడంలాంటివి బ్యాడ్ వైబ్ లేదా నెగెటివ్ వైబ్ కిందికి వస్తుందంటాడు. నిజంగానే కూడా గాసిపింగ్ చేయడం అన్నది అస్సలు మంచి విషయం కాదు. వ్యక్తుల పరోక్షంలో వారి గురించి మాట్లాడటం ఆఫీసుల్లో ఒక్కొక్కసారి మనకు ఇబ్బందుల్నీ తెచ్చిపెట్టే అవకాశం ఉంది. నలుగురిలో మెదిలేటప్పుడు హుందాగా మన పని మనం చేసుకుపోవడమే తప్ప ఇలాంటి ప్రచారాల్లో తలదూర్చకపోవడమే మంచిది. ఒకవేళ అలాంటి సందర్భం ఎదురైనా తప్పించుకునే ప్రయత్నం చేయాలి. మన పై అధికారి లేదా సహచరులు మనల్ని ఇబ్బంది పెట్టేలా మాట్లాడితే నేరుగా వారితోనే దాన్ని చర్చించండి. అలా ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందో కనుక్కొనే ప్రయత్నం చేయండి. మీ అభిప్రాయమూ చెప్పండి. అలా కాకుండా మీ ఫీలింగ్స్ ఇతరులతో పంచుకుంటే అది వక్రమార్గంలో వారికి చేరి, అపార్థం మరింత పెరిగే ప్రమాదం ఏర్పడుతుంది.

## ఈ చిట్కాలను పాటిస్తే.. ఎంతటి గార
# పట్టిన దంతాలు అయినా తెల్లగా మారాల్సిందే..!

దంతాలు తెల్లగా మెరిసిపోవాలని చాలా మంది అనుకుంటారు. కానీ కొందరికి దురదృష్టవశాత్తూ చిన్నతనం నుంచే ఫ్లోరోసిస్ సమస్య ఉంటుంది. కొందరికి మాత్రం సరిగ్గా దంతాలను తోమకపోవడం వల్ల, పలు ఇతర కారణాల వల్ల దంతాలు పసుపు రంగులోకి మారుతుంటాయి. అయితే నిత్యం పలు చిట్కాలను పాటించడం ద్వారా ఎంతటి పసుపు రంగులో ఉండే దంతాలను అయినా సరే తెల్లగా మార్చుకోవచ్చు. తెల్లగా ఉండే దంతాలు ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాదు, నలుగురిలోనూ ఎలాంటి జంకు లేకుండా నవ్వేలా చేస్తాయి. దంతాలు తెల్లగా మారాలంటే పాటించాల్సిన ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.


### ఆయిల్ పుల్లింగ్..

పూర్వకాలంలో మన పెద్దలు రోజూ ఆయిల్ పుల్లింగ్ చేసేవారు. ఇప్పుడు ఈ పద్ధతిని ఎవరూ పాటించడం లేదు. కానీ దంతాలు, నోరు, చిగుళ్ల ఆరోగ్యానికి ఆయిల్ పుల్లింగ్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ కొబ్బరినూనెను నోట్లో పోసుకుని 15 నుంచి 20 నిమిషాల పాటు ఆయిల్ పుల్లింగ్ చేయాలి. నోట్లో అణువణువూ ఆ నూనెను తిప్పుతూ పుక్కిలించాలి. ఈ విధంగా రోజూ చేయాలి. కొబ్బరినూనెలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే ఇన్‌ఫెక్షన్లను, క్రిములను తొలగిస్తాయి. దీంతో నోటి దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తొలగిపోతుంది. అలాగే దంతాలపై పేరుకుపోయి ఉండే పాచి, గార పోయి దంతాలు తెల్లగా మారి మెరుస్తాయి. చిగుళ్లు కూడా దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి.

### బేకింగ్ సోడా, నిమ్మరసం..


బేకింగ్ సోడా, నిమ్మరసం కలిపి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంతో దంతాలను తోముకోవాలి. ఇది సహజసిద్ధమైన పేస్ట్‌లా పనిచేస్తుంది. దీంతో నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన నుంచి విముక్తి లభిస్తుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. దంతాలపై ఉండే పాచి, గార పోయి దంతాలు తెల్లగా మారుతాయి. యాక్టివేటెడ్ చార్ కోల్‌ను ఉపయోగించి కూడా దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. ఇందుకు గాను మార్కెట్‌లో లభించే యాక్టివేటెడ్ చార్ కోల్‌ను వాడాలి. మనం కర్రను మండించగా వచ్చే బొగ్గును వాడకూడదు. మార్కెట్‌లో మనకు ప్రత్యేకంగా యాక్టివేటెడ్ చార్ కోల్ లభిస్తుంది. దీన్ని పొడిలా చేసి నీటితో కలిపి పేస్ట్‌లా చేసి దాంతో దంతాలను తోముకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే దంతాలు తెల్లగా మారుతాయి. నోరు ఆరోగ్యంగా ఉంటుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది.

### పసుపు, ఉప్పు, ఆవనూనె..



పసుపు, ఉప్పు, ఆవనూనెలను సమాన బాగాల్లో తీసుకుని పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంతో దంతాలను తోముకోవచ్చు. ఈ మిశ్రమంలో శక్తివంతమైన యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోటి దుర్వాసన నుంచి విముక్తిని అందిస్తాయి. దంతాలపై ఉండే పాచి, గారను తొలగించి దంతాలు తెల్లగా మారేలా చేస్తాయి. ఈ మిశ్రమాన్ని ఉపయోగించాక శుభ్రంగా నోటిని కడుక్కోవాలి. లోపలికి మింగకూడదు. అలాగే దంతాలను తెల్లగా చేయడంలో స్ట్రాబెర్రీ, బేకింగ్ సోడా మిశ్రమం కూడా బాగానే పనిచేస్తుంది. ఒక స్ట్రాబెర్రీని బాగా నలిపి పేస్ట్‌లా చేసి అందులో కాస్త బేకింగ్ సోడా వేసి కలపాలి. ఈ మిశ్రమంతో దంతాలను తోముతూ ఉంటే కొద్ది రోజుల్లోనే దంతాలు తెల్లగా మారుతాయి. ఇలా పలు చిట్కాలను పాటించడం వల్ల దంతాలను తెల్లగా మార్చుకోవచ్చు. నోరు, చిగుళ్లు కూడా ఆరోగ్యంగా ఉంటాయి.

# సరైన సమయమిదే రాజీనామా చేయండి!



తెలంగాణలో గత ఏడాదిగా ప్రజల్లో, పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో, న్యాయస్థానాల్లో నలుగుతున్న 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు వివాదం ఇంకా సాగదీయకుండా గౌరవప్రదంగా ముగించాలంటే ఆ పది మంది ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేయాలి. వెంటనే స్పీకర్ వాటిని ఆమోదించాలి. లేదా వారి సభ్యత్వాలను ఫిరాయింపు చట్టం కింద రద్దు చేయాలి. భారతదేశ చట్టసభల్లో ఫిరాయింపుల చరిత్రలో అత్యున్నత న్యాయస్థానం ఒక అసెంబ్లీ స్పీకర్ కాలాతీత నిర్ణయాధికారంపై ఇంతగా పదే పదే అసహనం వ్యక్తం చేయడం ఇదే తొలిసారి. రేవంత్ రెడ్డి పరిపాలన పట్ల పెల్లుబుకుతున్న ప్రజా వ్యతిరేకత నేపథ్యంలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు రాజీనామాలు చేసి ప్రజల ముందుకు వచ్చి ఉప ఎన్నికల్లో గెలిచే సాహసం చేయలేని దీనస్థితి దాపురించింది. ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు వారిని మరింత నిరాశకు గురిచేశాయి. మరోవైపు నెత్తిపై అనర్హత కత్తి వేలాడుతూనే ఉన్నది. వారి పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యి. భవిష్యత్తు అగమ్య గోచరమైన నేపథ్యంలో కొందరు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుకోవడానికి రాయబారాలు నడుపుతున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి తగిన సమయం అంటే ఎంతకాలం? దానికో పరిమితి, పద్ధతి లేదా? అని సర్వోన్నత న్యాయస్థానం పలుమార్లు ప్రశ్నిస్తున్నా బాధ్యులైన అసెంబ్లీ అధికారులు, వారి తరఫున వాదిస్తున్న దిగ్గజ న్యాయవాదులు రకరకాల సాంకేతిక అభ్యంతరాలను ముందుకుతెచ్చి కాలయాపన చేయడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. శిరస్సు వంచి దేశం నమస్కరించవలసిన అత్యున్నత న్యాయస్థానంతో దోబూచులాడుతున్న వారి జిత్తులమారితనం అవగతమవుతున్నది. ఈ కేసు ద్వారా అత్యున్నత న్యాయస్థానం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, సత్సంప్రదాయాన్ని నెలకొల్పే దిశగా ఒక చారిత్రాత్మకమైన తీర్పునిస్తుందన్న ఆశాభావం ప్రజల్లో ప్రజాస్వామికవాదుల్లో వ్యక్తమవుతున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులుగా పోటీచేసి పార్టీ కార్యకర్తల కష్టంతో ప్రజల ఆమోదంతో గెలిచి వేలికంటించిన నల్ల సిరాచుక్క ఆరకముందే పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, దానం నాగేందర్, ఎం.సంజయ్‌కుమార్, గూడెం మహిపాల్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, టి.ప్రకాశ్ గౌడ్, బండ్ల కృష్ణ మోహనరెడ్డి, తెల్లం వెంకట్రావు, కాలె యాదయ్య అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిపోవడం, కండువాలు కప్పుకోవడం ప్రజలంతా చూశారు. స్పీకర్‌కు బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. విచారణ వేగం పుంజుకొన్న తరుణంలో న్యాయస్థానం కళ్లు కప్పడం కోసం నేనింకా బీఆర్ఎస్ అని ఒకరు, కప్పింది కాంగ్రెస్ కండువా కాదు దేవాలయ శేష వస్త్రమని మరొకరు, అనుమతి లేకుండానే తన ఫొటోలు కాంగ్రెస్ ఫ్లెక్సీలలో ముద్రిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేసినదొకరు, ఎక్కడ వీడియోలో దొరికిపోతామోనన్న భయంతో గాంధీభవన్ సీఎల్పీ సమావేశాలకు దూరంగా ఉండేది ఒకరు, ఏకంగా కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసి కూడా అంతా ఉత్తిదే అంటున్నది ఇంకొకరు. ప్రభుత్వ సలహాదారునైనా పార్టీ మారలేదని వేరొకరు ఇలా ఒకటా, రెండా? ఫిరాయింపు ఎమ్మెల్యేలు వేయని పిల్లి మొగ్గలు లేవు. గతంలో ఎన్నో పార్టీ ఫిరాయింపులు జరిగాయి. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపు వెళ్లినా కండువాలు కప్పుకోలేదు. పదవులు తీసుకోలేదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చట్ట ప్రకారమే టీడీపీ, కాంగ్రెస్ శాసనసభాపక్షాలు బీఆర్ఎస్‌లో విలీనమయ్యాయి. కానీ, ఇంత నిస్సిగ్గుగా ఫిరాయింపు నాటకాలకు తెర తీసిన సందర్భం లేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 39 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో 26 మంది కాంగ్రెస్‌లో చేరి ఉంటే అది ఫిరాయింపు అయ్యేది కాదు. చట్ట ప్రకారం బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్‌లో విలీనమైనట్టుగా భావించేవారు. వివాదానికి ఆస్కారం ఉండేది కాదు. గేట్లు తెరిస్తే అది సాధ్యమేనని కాంగ్రెస్ కాకి లెక్కలు వేసుకున్నది. కానీ అతి కష్టం మీద చేరింది పదిమంది. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ బోనులో నిలబడింది. 'బీఆర్ఎస్ పనైపోయింది. మిగిలింది మేమే' అని జబ్బలు చరుచుకుంటున్న కాంగ్రెస్, ప్రకటించిన పథకాలన్నీ తమ రాష్ట్రంలో అమలుపరుస్తున్నామంటూ పక్క రాష్ట్రాలలో ప్రవచనాలు వల్లిస్తున్న కాంగ్రెస్ పది మందితో రాజీనామా చేయించి ఎన్నికలకు పోయి ప్రజల తీర్పు కోరవచ్చు కదా? గెలిచి చూపించి ప్రభుత్వం పట్ల ప్రజామోదానికి అదే నిదర్శనమని ఢంకా బజాయించుకోవచ్చు కదా. ఒకవేళ పదిమందీ ఓడిపోయినా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. న్యాయస్థానం ముందు తలవంచే పరిస్థితి రాదు. భయమెందుకు? ప్రధానిగా రాజీవ్‌గాంధీ తెచ్చిన పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టానికి ఈ 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు అనుగుణంగానే ఉన్నదని ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ప్రకటించగలరా? ఐదేండ్ల కిందట చట్టబద్ధంగానే బీఆర్ఎస్‌లో చేరిన 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు తాకనీయనని భీషణ ప్రతిజ్ఞ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు చట్ట విరుద్ధంగా కాంగ్రెస్‌లో చేరిన ఈ 10 మందికి స్వాగత ద్వారాలు ఎలా తెరిచినట్టు? ఫిరాయింపులు మరింత విచ్చలవిడిగా జడలు విప్పకుండా కళ్లెం వేసే శక్తి ఒక న్యాయస్థానాలకే ఉన్నది. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయంటూ ఓడిపోయిన అభ్యర్థి న్యాయస్థానాలను ఆశ్రయిస్తే అవును నిజమే అనే లోపు గెలిచిన అభ్యర్థి పదవీకాలం పూర్తయిన సందర్భాలున్నాయి. అలాగే స్పీకర్ కాలయాపన వల్ల ఫిరాయింపుదారులు పబ్బం గడుపుకొంటున్న సందర్భాలు చూస్తూ ఉన్నాం. స్పీకర్‌కు ఉన్న నిరపేక్షమైన విచక్షణాధికారాలపై మరింత చర్చ జరగాలి. స్పీకర్ నిర్ణయానికి తగిన సమయం కాదు, నిర్ణీత సమయం ఉండాలి. ఈ ద్రవిడ ప్రాణాయామాలు, డొంక తిరుగుడు వ్యవహారాలు వద్దనుకుంటే చట్టసభల సభ్యుడు ఫిరాయించిన రోజే సభ్యత్వం రద్దు కావాలి. అందుకు కేంద్రం చొరవ చూపాలి. ముక్తాయింపు గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ టికెట్ ఆశించిన పొన్నాల లక్ష్మయ్యను ఉద్దేశించి నాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చాలా పరుషంగా మాట్లాడారు. 'ముసలితనానికి ఇదేం పో యేకాలం. పార్టీ నీకేం తక్కువ చేసింది. సిగ్గుండాలి' అంటూ తిట్టిపోశారు. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన వయోధిక నాయకత్రయాన్ని అట్లాగే తిట్టిపోసి వెనక్కి పంపిస్తే రేవంత్ రెడ్డికి ఎంతో గౌరవం దక్కేది కదా.

# తెలంగాణ గెలువాలె.. మనం నిలువాలె



ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మధ్య ఇటీవల జరిగిన భేటీ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ భేటీ సందర్భంగా ఉక్రెయిన్‌ను లొంగదీసుకుని బేషరతుగా యుద్ధ విరమణకు జెలెన్‌స్కీని ట్రంప్‌తో పాటు అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ ఒప్పించాలనుకున్నారు. కానీ, శాంతి చర్చలు అంటే యుద్ధం ఆపడం మాత్రమే కాదని జెలెన్‌స్కీ ఈ సందర్భంగా వారికి స్పష్టం చేశారు. యుద్ధం ఆపడం అంటే తమ హక్కులను కాపాడటమని, తమకు న్యాయం చేయడమని, తమ దేశ ప్రజలు సంతోషంగా ఉండటమని, అలాంటి శాంతిని తాము కోరుకుంటున్నామని ఆయన చెప్పారు. అంతేకాదు, ఆత్మగౌరవాన్ని చంపుకొని శాంతి చర్చలు జరపలేమని తెగేసి చెప్పారు. జెలెన్‌స్కీ మాటలు విన్న నాకు నాడు తెలంగాణ జరిపిన ఆత్మగౌరవ పోరు స్ఫురణకు వచ్చింది. తెలంగాణ అస్తిత్వంతో పాటు, జాతి ఆత్మగౌరవం కాపాడుకునేందుకు కేసీఆర్ చేసిన ఉద్యమం యాదికి వచ్చింది. అనేక సందర్భాలలో తెలంగాణ ఉద్యమం విడనాడాలని ఆనాటి ఆంధ్ర పాలక వర్గా లు, జెలెన్‌స్కీని అమెరికా అధ్యక్షుడు ట్రం ప్ తదితరులు బెదిరించినట్టుగా.. కేసీఆర్ పైనా అనేక ఒత్తిళ్లు, బెదిరింపులకు, వెన్నుపోట్లకు పాల్పడినప్పటికీ, అదరక బెదరక మొక్కవోని ధైర్యంతో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను ఒప్పించి వారందరినీ రాష్ట్రసాధనకై ఏకం చేసి మడమ తిప్పని ప్రజాస్వామిక యుద్ధం చేసి, ఢిల్లీ పాలక వర్గాల మెడలు వంచి తెలంగాణ సాధించిన ఆత్మ గౌరవ పోరాట యోధుడు కేసీఆర్. అయి తే, తెలంగాణ సాధనతోనే తన లక్ష్యం పూర్తయిందని అక్కడితో కేసీఆర్ ఆగిపోలేదు. సాధించిన తెలంగాణను అగ్రపథాన నిలబెట్టాలని సంకల్పించారు. అనుకున్నట్టే నిలబెట్టారు కూడా. తెలంగాణ వాళ్లకు పాలన చేతకాదని ఎవరైతే అవమానించా రో, వారి ముందే తెలంగాణను సగర్వంగా నిలబెట్టారు. ఈ గడ్డ మీద ప్రేమ ఉన్నప్పుడే ఇవన్నీ సాధ్యమవుతాయి. ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్.. ఏప్రిల్ చివర్లో జరగనున్న పార్టీ రజతోత్సవాలకు సంబంధించి నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారం తాత్కాలికమైనదని, తెలంగాణ ప్రగతి, రాష్ట్ర ప్రజల అభ్యున్నతి శాశ్వతమని.. అదే బీఆర్ఎస్ లక్ష్యమని స్పష్టం చేశారు. ఆ లక్ష్యాన్ని సాధించడం కోసం మనం అధికారంలో ఉండాలే గాని, పదవుల కోసం, అధికారాన్ని అనుభవించడం కోసం కాదని ఉద్భోదించారు. ముఖ్యంగా తెలంగాణను గెలిపించడం కోసం, తెలంగాణ ప్రజలను విజయతీరాలకు చేర్చడం కోసమే అధికారంలో ఉండాలని ఘంటాపథంగా తేల్చిచెప్పారు. తెలంగాణ ఆషామాషీగా ఏర్పడలేదు. తెలంగాణ ఏర్పాటు వెనుక బలమైన ప్రజా పోరాటం, విద్యార్థి ఉద్యమం, అమరవీరుల త్యాగాలు, ఆత్మ బలిదానాలు, వీటన్నింటి కంటే ముఖ్యంగా అందర్నీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగసేలా చేసిన కేసీఆర్ కృషి ఉన్నది. నాడు ఆయన మొండిగా నిలబడకపోయి ఉంటే ఇప్పటికీ తెలంగాణ కల సాకారం అయ్యేది కాదు. అనేక కష్టనష్టాలకోర్చిన తర్వాత స్వరాష్ట్రం ఏర్పడింది. అందుకే పోట్లాడి సాధించుకున్న తెలంగాణను పట్టుదలతో కేసీఆర్ 10 ఏండ్ల పాటు అభివృద్ధి పథంలో నడిపించారు. తెలంగాణ సిద్ధించక ముందే స్వరాష్ట్రంలో సాధించాల్సిన ప్రగతి గురించి కేసీఆర్ మార్గదర్శకాలు రూపొందించారు. 2012లోనే కేజీ టు పీజీ ఉచిత విద్య అమలు గురించి ప్రస్తావించడమే అందుకు తార్కాణం. గురుకుల విద్యాలయాల విధివిధానాలకు సంబంధించి అప్పట్లో కేసీఆర్ చెప్పిన విషయాలు, ఆయన మదిలోని ఆలోచనలను నేనే స్వయంగా వందల పేజీల వరకు గ్రంథస్తం చేశాను. తెలంగాణ వస్తే పారిశ్రామిక విధానం ఎలా ఉంటుందనే విషయంపై 2011లోనే ఇండియా సీఈవో ఫోరం వాళ్లకు కేసీఆర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ వస్తే పారిశ్రామికంగా ఏ విధంగా ఎదుగుతుందనే విషయమై దేశంలోనే టాప్ కంపెనీల సీఈవోలకు సమగ్రంగా వివరించారు. తద్వారా తెలంగాణ ఏర్పడితే పరిశ్రమలు రావనే అనుమానాలను పటాపంచలు చేశారు. నాడు చెప్పినట్టే అధికారంలోకి వచ్చాక తెలంగాణను అభివృద్ధి చేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన పథకాల వెనుక ఒక లోతైన ఆలోచన, ఆర్ద్రత, ఒక అధ్యయనం, ఒక విజన్ ఉంటాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి, ధూంధాం, బతుకమ్మ, నమస్తే తెలంగాణ, టీ న్యూస్ లాంటి ఐదు పాశుపతాస్త్రాలను కేసీఆర్ తయారు చేసుకున్నారు. నాడు భారత స్వాతంత్ర్యోద్యమంలో చరఖా, ఖాదీని గాంధీజీ ఆయుధాలుగా చేసుకున్నట్టే.. వీటిని కేసీఆర్ ఆయుధాలుగా మలుచుకున్నారు. బతుకమ్మ పండుగను ఉద్యమ పండుగగా, మన అస్తిత్వ చిహ్నంగా మార్చేశారు. తెలంగాణ తల్లిని రూపుదిద్ది పల్లె పల్లెన ప్రతిష్ఠించి ప్రతి ఒక్కరిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ఊరూరా ధూంధాం కార్యక్రమాలు ఏర్పా టు చేసి ప్రజల గుండెల్లో తెలంగాణ ఆకాంక్షను రగిలింపజేశారు. నమస్తే తెలంగాణ, టీ న్యూస్ మధ్యమాల ద్వారా తెలంగాణ వాణిని వినిపించారు. నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసిన వీటన్నింటిపై నేడు రేవంత్ రెడ్డి కక్ష కట్టారు. గొంతు నులిమి చంపాలని చూస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ అస్తిత్వ పతాకగా నిలిచే తెలంగాణ తల్లి రూపాన్ని మార్చేశారు. బతుకమ్మను కనుమరుగు చేయాలనే కుట్రతో కొత్త తెలంగాణ తల్లి చేతుల నుంచి తొలగించేశారు. ఈ నేపథ్యంలో మన అస్తిత్వాన్ని సంస్కృతిని కాపాడుకోవాలంటే రజతోత్సవాల వేదికగా వీటిని పునశ్చరణ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఈన కాచి నక్కల పాలైనట్టు.. అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణ.. విధ్వంసకారుడైన రేవంత్‌రెడ్డి చేతిలో పడి ఇబ్బందులు పడుతున్నది. రేవంత్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ అస్తిత్వంపై, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై, ఆత్మాభిమానంపై, చిహ్నాలపై దాడి చేస్తున్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో 10 ఏండ్ల పాటు కడుపున పెట్టుకొని, కష్టనష్టాలకోర్చి సాధించుకున్న ప్రగతిని వెనక్కి నెడుతున్నారు. ఆకాశమే హద్దుగా నింగిలోకి దూసుకెళ్తున్న అభివృద్ధిని రేవంత్‌రెడ్డి అధఃపాతాళంలోకి తొ క్కుతున్నారు. మతిభ్రమించి కేసీఆర్‌ను నిందిస్తున్నారు. గురుకులాలు నెలకొల్పి పే దింటి బిడ్డల భవిష్యత్తును హిమాలయ శిఖరాలకు చేర్చిన కేసీఆర్ పై మంచి, మానవత్వం మరిచిన రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగకుతున్నారు. పారిశ్రామికీకరణ ద్వారా తె లంగాణను తీర్చిదిద్ది లక్షల మంది యువతకు ఉపాధి చూపిన కేసీఆర్ గురించి నోటికొచ్చినట్టు వాగుతున్నారు. ఈ ప్రాంతం పడ్డ కష్టాలను, ఈ గడ్డపై మమకారంతో కేసీఆర్ చేసిన కృషిని తలచుకోవాల్సిన సమయం ఇది. రేవంత్‌రెడ్డి చేతిలో ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకునేందుకు మరో పోరాటానికి సమాజాన్ని సమాయత్తపర్చే అవసరమున్నది. అందుకు సరైన వేదిక రజతోత్సవాలు. తెలంగాణ విజయాల వెనుక ఉన్న కృషి, ఆర్ద్రత, విజన్, ఆలోచనలను రజతోత్సవాల వేదికగా తెలంగాణ సమాజానికి చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నది. ప్రజల పోరాటం, తెలంగాణ కోసం పడ్డ కష్టనష్టాలు, అందర్నీ సమీకృతం చేసిన కేసీఆర్ కృషి, రాష్ట్రం సాధించాక జరిగిన అభివృద్ధి, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలు తదితర అంశాలకు రజతోత్సవాలు ప్రతిబింబం కావాల్సిన అవసరం ఉన్నది. పరాయి పాలకుల చెర నుంచి తెలంగాణ తల్లిని రక్షించేందుకు కేసీఆర్ సలిపిన పోరాటాన్ని రజతోత్సవాల వేదికగా యాది చేసుకోవాలి. రేవంత్‌రెడ్డి పాలనలో కూలిపోతున్న మన తెలంగాణ కలల సౌధాన్ని అక్కడి నుంచే మళ్లీ నిర్మించుకోవాలి. తెలంగాణను మళ్లీ గెలిపించుకొని, మనమూ గెలవాలి.



# వీసా కావాలంటే సోషల్ మీడియా వివరాలు వెల్లడించాల్సిందే

## అమెరికా కొత్త నిబంధన

అమెరికా వీసా, గ్రీన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకునే భారతీయులు ఇమ్మిగ్రేషన్ దరఖాస్తులతోపాటు తమ సోషల్ మీడియా ఖాతాల సమాచారాన్ని కూడా ఇప్పుడు అందచేయాల్సి ఉంటుంది. ఈ విషయాన్ని అమెరికా హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్(డీహెచ్ఎస్) మార్చి 5న ఓ నోటీసులో వెల్లడించింది. గ్రీన్ కార్డులు, పౌరసత్వం, ఇతర ప్రయోజనాలు కోరుతూ దరఖాస్తు చేసుకునే భారతీయులు సహా ఏటా 35 లక్షల మందికిపైగా విదేశీయుల నుంచి ఈ సమాచారాన్ని కోరనున్నట్టు డీహెచ్ఎస్ ప్రకటించింది. ఇమ్మిగ్రేషన్ స్క్రీనింగ్‌ను కట్టుదిట్టం చేయాలన్న ఉద్దేశంతో ఈ ఏడాది జనవరిలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన 14161 ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భాగంగా ఈ ప్రతిపాదన ఉంది. కొత్త నిబంధన మేరకు దరఖాస్తుదారులు తొమ్మిది ప్రధాన ఇమ్మిగ్రేషన్ ఫారాలలో తమ సోషల్ మీడియా ఖాతాల వివరాలను అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌కు అందచేయవలసి ఉంటుంది. పాస్‌వర్డ్ తెలియచేయవలసిన అవసరం లేదు. ఈ సమాచారాన్ని దరఖాస్తుల గుర్తింపును తనిఖీ చేసేందుకు, జాతీయ భద్రతా ముప్పులను అంచనా వేసేందుకు ఉపయోగిస్తారు. భారతీయ ఇమ్మిగ్రెంట్లు ముఖ్యంగా స్టెమ్ ప్రొఫెషనల్స్, హెచ్-1బీ ఆశావహులు, ఈబీ-5 పెట్టుబడిదారులకు ఈ కొత్త నిబంధనతో నిఘా మరింత అధికమవుతుంది. సాధారణ ఆన్‌లైన్ సంభాషణలు కూడా సమీక్షకు గురవుతాయని ఇమ్మిగ్రేషన్ నిపుణులు హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో వ్యక్తుల ప్రవర్తనపై నిఘా ఉంటుందని, పోస్టులు, కామెంట్లు, చాటింగ్‌లపై సమీక్ష ఉండే అవకాశం ఉందని వారు తెలిపారు.

# విధ్వంసకాండపై మౌనమా?



రాజధాని నగర శివారుల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా విల్లాలు కనిపిస్తున్నాయి. అవి ఒకప్పుడు పచ్చని పొలాలతో అలరారిన గ్రామాలు. పచ్చదనం అలానే ఉంది కానీ, అవి పేదలు, రైతులు నివసిస్తున్న గ్రామాలు కాదు. సంపన్నులు, ఎగువ, మధ్య తరగతి వాళ్లు హైదరాబాద్ మహా నగరంలోని కాలుష్యంలో నివసించలేక నగరానికి దూరంగా విల్లాల్లో నివసిస్తున్నారు. అది మంచి గాలి కోసం కావొచ్చు, నగరంలో నివసించలేని పరిస్థితులు ఉండటమూ కావొచ్చు. ఒకప్పుడు బతుకుదెరువు లేక గ్రామాలను వీడి నగరానికి వచ్చేవారు. ఇప్పుడు నగరంలో కాలుష్య గాలిని పీల్చలేక నగరాన్ని వీడి గ్రామాలకు వెళ్తున్నారు. హైదరాబాద్ మహానగరం ఒకప్పుడు చల్లగా అద్భుతంగా ఉండేది. జిల్లాల నుంచి హైదరాబాద్‌కు వస్తుంటే నిద్రపోయినవారు కూడా చల్లని గాలి సోకగానే హైదరాబాద్ శివారులకు వచ్చామనుకునేవారు. సికింద్రాబాద్ కింగ్స్ దారిలో బాల్యం గడిచింది. రోడ్డుకిరువైపులా చెట్లు చల్లని గాలి అనుభూతి ఇప్పటికీ గుర్తుంది. క్రమంగా హైదరాబాద్ కాంక్రీట్ జనారణ్యంగా మారింది. నగరం అన్నాక అభివృద్ధి చెందుతుంది. కానీ, గాలి కూడా దొరకకుండా చేయడం అభివృద్ధి కాదు. 2014లో తెలంగాణ ఏర్పడిన తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి సచివాలయానికి వచ్చారు. ఎవరు ముఖ్యమంత్రిగా వచ్చినా సచివాలయంలో ఉద్యోగులు సభ నిర్వహిస్తా రు. సీఎంకు స్వాగతం పలుకుతారు. ఉద్యమం ద్వారా పోరాడి సాధించుకున్న తెలంగాణ కావడంతో ఆ రోజు అక్కడి వాతావరణం చాలా ఉత్సాహంగా ఉంది. ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించడానికి కేసీఆర్ సిద్ధమైనా అక్కడ ఎండ, ఉక్కపోత వల్ల ఎక్కువ సేపు మాట్లాడలేదు. ఇది హైదరాబాద్ వాతావరణం కాదు. ఎంత చల్లగా ఉండేది అంటూ వాతావరణం గురించి చెప్పుకొచ్చారు. బహుశా అప్పుడే హరితహా రం గురించి ఆలోచన చేసి ఉంటారు. ఆ తర్వాత తెలంగాణలో ఒక ఉద్యమంలా హరితహారం చేపట్టారు. ఏ రాశి వారు ఏ మొక్కలు నాటితే బాగుంటుందో కేసీఆర్ సూచిస్తే మేధావులు, మీడియా పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. ఇదేం మూఢ నమ్మకం అని. పలానా రాశివారు పలానా మొక్కలు మాత్ర మే నాటాలనేది చట్టం కాదు. వేరే మొక్క నాటితే శిక్ష లు వేయడం కాదు. హరితహారం వంటి మీడియా కు ఆసక్తి ఉండని అంశంపై కూడా ఆసక్తి కలిగించి, ఏదోరకంగా ప్రచారం లభించి పెద్ద ఎత్తున ప్రజలు మొక్కలు నాటాలనేది కేసీఆర్ ఉద్దేశం. కానీ మేధావులకు, మీడియాకు ఇందులో ప్రయోజనం కన్నా మూఢ నమ్మకమే ఎక్కువ కనిపించింది. మీ రాశుల ప్రకారం మొక్కలు నాటండి అంటే అలా ఎలా అంటారని తమ మీడియాలో చర్చలు నిర్వహించినవారికి, మేధావులకు ఇప్పుడు హెచ్‌సీయూలోని నాలుగు వందల ఎకరాల్లో వేలాది చెట్లను వందలాది బుల్డోజర్లతో కూలుస్తుంటే కనిపించడం లేదు. నెమళ్ల ఏడుపులు వినిపించడం లేదు. సీఎంకు అక్కడ గుంటనక్కలు కనిపించాయి. విద్యార్థులు ఔను మేం గుంటనక్కలమే అని భారీ ప్రదర్శన నిర్వహించారు. పోరాట స్ఫూర్తి చనిపోలేదని విద్యార్థులు నిరూపిస్తున్నారు. విద్యార్థుల ఉద్యమాన్ని బిజినెస్ స్టాండర్డ్ వంటి జాతీయ మీడియా పట్టించుకున్నా.. స్థానిక మీడియా అంతగా చొరవ చూపడం లేదు. రికార్డ్ కోసం ఉద్యమాన్ని కవర్ చేయడం వేరు. జరుగుతున్నది అన్యాయమని భావిస్తే ఉద్యమానికి అనుకూలంగా చొరవ చూపడం వేరు. సామాజిక మాధ్యమాల పుణ్యమాని విద్యార్థుల వాయిస్ వినిపిస్తున్నది. లేకపోతే సంప్రదాయ మీడియానే ఉండి ఉంటే ఎలా ఉండేదో ఆలోచించవచ్చు. ఏపీలో ఏవో కేసుల్లో చంద్రబాబు ను అరెస్టు చేస్తే, ఉద్యమాన్ని మీడియా తన భుజాన మోసింది. 200 దేశాల్లో బాబు అరెస్ట్‌కు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమిస్తున్నారని అదరగొట్టింది. కానీ, హైదరాబాద్‌లో జరుగుతున్న విధ్వంసంపై మాత్రం మీడియా సమాచారాన్ని రికార్డ్ చేయడం వరకే పరిమితమవుతుంది. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూల్చి రోడ్డునపడేసినా, సెంట్రల్ యూనివర్సిటీలో నెమళ్లు, జింకలను చెల్లాచెదురు చేసి, వేలాది చెట్లను కూల్చి, నాలుగు వందల ఎకరాలను ఎవరికో ధారాదత్తం చేయాలని చూస్తున్నా%ో% మీడియా స్పందన అంతంత మాత్రమే. రికార్డ్ కోసం వార్త రాయడం వేరుగా ఉంటుంది. అన్యాయాన్ని అన్యాయం అని ప్రశ్నించడం వేరుగా ఉంటుంది. మీడియా ఇప్పుడు రికార్డ్ మాత్రమే చేస్తున్నది. యూనివర్సిటీలోకి ఎవరినీ అనుమతించకుండా రాత్రికి రాత్రి బుల్డోజర్లతో పని కానిస్తున్నారు. బుల్డోజర్ల విధ్వంసంతో నెమళ్లు, జింకలు పరిగెత్తుతూ చేస్తున్న ఆర్తనాదాల వీడియో వింటే మనసు చలిస్తుంది. వాటి ఏడుపునకు శక్తి ఉంటే బాగుండు, వాటి ఉసురు తగిలితే బాగుండనిపించింది. ఆ వీడియోలు, అడవి జంతువుల హాహాకారాలు మీడియా చిత్రీకరించలేదు. అక్కడి విద్యార్థులు రహస్యంగా తమ కెమెరాల్లో బంధించడంతో సామాజిక మాధ్యమాల ద్వారా బయటకు వచ్చాయి. అంతే కానీ మీడియా ద్వారా కాదు. అనేక కారణాల వల్ల రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి మీడియాల యాజమాన్యం పూర్తి మద్దతు లభిస్తున్నది. ఎవరి అవసరాలు వారివి, ఎవరి ప్రయోజనాలు వారివి. అయితే, 'మేం రాయకపోతే, మేం చూపకపోతే ప్రజలకు తెలియదనుకునే' రోజులు కావు. సామాజిక మాధ్యమాల కాలం ఇది. ప్రధాన మీడియాను మించి సామాజిక మాధ్యమాల వల్ల క్షణాల్లో ప్రజలకు సమాచారం అందుతున్న రోజులివి. ప్రజల కోసం కాకపోయినా, తమ ఉనికి తాము కాపాడుకోవడానికి, విశ్వసనీయత నిలుపుకోవడానికైనా ఇలాంటి విధ్వంసాలపై మీడియా అనివార్యంగా స్పందించాల్సిన సమయం. ఇప్పుడు సెంట్రల్ యూనివర్సిటీ భూముల విషయం మనకెందుకు అనుకుంటే రేపు ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీ భూములపై కన్ను వేయవచ్చు, కాసు బ్రహ్మానంద రెడ్డి పార్క్ భూములపై కన్ను వేయవచ్చు. నాదెండ్ల భాస్కరరావు నెల రోజులు సీఎంగా ఉన్నప్పుడు కాసు బ్రహ్మానందరెడ్డి పార్క్ స్థలాన్ని ప్రైవేట్‌పరం చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారు. నెల రోజులకే దిగిపోవడం వల్ల పార్క్ బతికి బట్ట కట్టింది. నెల రోజులు కాదు, ఇప్పుడు కాంగ్రెస్‌కు ఇంకా మూడున్నరేండ్ల గడువున్నది. మౌనంగా ఉంటే అన్నీ అమ్ముకోవడానికి అవసరమైనంత సమయం ఉన్నది. ప్రభుత్వం తాము చేస్తున్నది చట్టబద్ధం అనుకున్నప్పుడు దొంగచాటుగా, అర్ధరాత్రి, సెలవు రోజుల్లో ఎందుకుచేయాలి. కోర్టులు పనిచేస్తున్నప్పుడే బుల్డోజర్లు పంపవచ్చు కదా?

# హేతుబద్ధత లేని మూల్యాంకనం

గత మార్చి నెల 30వ తేదీన టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్ (జీఆర్ఎల్) చూస్తే ఎవ్వరికైనా ఆశ్చర్యం వేయాల్సిందే. అసలు ఇవి రాత పరీక్షలో వచ్చిన మార్కులేనా లేక ఆబ్జెక్టివ్ టైప్ (మల్టీపుల్ చాయిస్ క్వశ్చన్స్) తరహా పరీక్షలో వచ్చిన మార్కులా అని అనుమానం వస్తున్నది. మార్చి 10వ తేదీన విడుదల చేసిన ప్రొవిజనల్ మార్క్స్ వచ్చినప్పటి నుంచి అభ్యర్థులు చాలాసార్లు అనుమానాలను వ్యక్తం చేస్తూనే వచ్చారు. అది ఈరోజు జీఆర్ఎల్‌లో స్పష్టమైంది. నియమ, నిబంధనలు అంటూ లేకుండా మూల్యాంకనం చేయడం వల్లనే ఈ రోజు ఊహకందని మార్కులు ఒక వైపు, ఎంతో కష్టపడి కంటెంట్‌తో జవాబులు రాసిన అభ్యర్థులకు తక్కువ మార్కులు రావడం మరోవైపు కనిపిస్తున్నాయి. ఇంతటి హెచ్చుతగ్గులు ఎలా జరిగాయో తెలుసుకుందాం. మొదటి నుంచే ఆటంకాలు: 'గ్రూప్-1' ఒక పరీక్ష మాత్రమే కాదు, భవిష్యత్తులో ప్రభుత్వ విధానాలను సరైన క్రమంలో నడిపించే ఒక సైన్యానికకి గీటురాయి. ఇంతటి ప్రత్యేకత ఉన్న పరీక్షను నవ్వులపాలు చేసింది టీజీపీఎస్సీ. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించారు. ఆ తదనంతరం మెయిన్స్ పరీక్షకు వి డుదల చేసిన రోస్టర్ పద్ధతికి వచ్చేసరికి కొన్ని ఆటంకాలు ఎదురయ్యాయి. ఆ తర్వాత జీవో 55 ను రద్దుచేసి జీవో 29 ద్వారా మెయిన్స్ పరీక్ష నిర్వహించి బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారు. ముఖ్యంగా బీసీ-బీ, బీసీ-డీ అభ్యర్థులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. ఇన్ని సమస్యలున్నా, మంచి మార్కులతో ఉద్యోగం సాధిస్తాంలే అనే నమ్మకంతో, ఆశతో దాదాపు 20,000 మంది విద్యార్థులు గ్రూప్-1 మెయిన్స్‌ను రాశారు. కనీస నియమాలు పాటించని కమిషన్: గ్రూప్-1 మెయిన్స్ పూర్తయిన తర్వాత వెంటనే కమిషన్ మూల్యాంకనం కోసం కసరత్తు సిద్ధం చేసింది. ఎవరో తరుముతున్నట్టు హడావుడిగా పూర్తిచేసింది. నవంబర్ 1న ప్రారంభించి జనవరి 30లోపు పూర్తిచేశామని కమిషన్ తన వెబ్‌నోట్‌లో తెలిపింది. దీనిపై తీవ్ర విమర్శలు రావడంతో అదే రోజు ఆ వెబ్‌నోట్‌ను వెబ్‌సైట్ నుంచి కమిషన్ తొలగించింది. గ్రూప్-1 పేపర్లు ఇంతమంది ప్రొఫెసర్లతో దిద్దించాం అని చెప్పడం, దానికోసం ప్రత్యేకంగా ఒక వెబ్‌నోట్ విడుదల చేయడమనేది అసలు దేశ చరిత్రలో ఏ పబ్లిక్ సర్వీ స్ కమిషన్ చేయలేదు. ఇదొక వింత. కొంతమంది అభ్యర్థులు దీన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే.. ఒక్కో పేపర్‌ను కేవలం 10-15 నిమిషాల్లో మూల్యాంకనం చేశారని తెలిసింది. ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన 15 ప్రశ్నలున్న రాత పరీక్షలో ఒక్కో పేపర్‌కు దాదాపు 30 నుంచి 40 నిమిషాలు పడుతుంది. అంటే ఇక్కడే అర్థమవుతున్నది టీజీపీఎస్సీ మూల్యాంకనం ఏ విధంగా ఉన్నదో. ఇదిలా ఉంటే, గ్రూప్-1 మెయిన్స్‌లో తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. చాలామంది అభ్యర్థులు 350-450 మార్కుల వద్దే ఆగిపోయారు. దీనికి కారణం ఏమంటే%ో% తెలుగులో మూల్యాంకనం చేసేటప్పుడు ఒక నియమం అంటూ పాటించకపోవడమని తెలుస్తున్నది. కండ్లు బైర్లు కమ్మే మార్కులు, ర్యాంకులు: పోటీ పరీక్షలో, అందులోనూ ఒక రాత పరీక్షలో ఒక బెంచ్ మార్క్ ఉంటుంది. దేశంలో యూపీఎస్సీ నుంచి రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ల వరకు సగటున ఒక టాపర్ మొత్తం మార్కుల్లో (గ్రాస్ టోటల్‌లో) 55 శాతానికి మించి మార్కులు రావు. సహజమైన బెంచ్ మార్క్‌గా దీనిని పాటిస్తుంటారు. కానీ, టీజీపీఎస్సీ విషయంలో మార్కులు కొందరికి బుర్జ్ ఖలీఫాని మించిపోయాయి. మరికొందరికి కొన్ని సబ్జెక్టులో ఏకంగా 150కి 45 మార్కులు కూడా రాని పరిస్థితి. మూల్యాంకనం అనేది ఒక పద్ధతి ప్రకారం చేయాలి. రాత పరీక్షలో ఒక 10 మార్కుల ప్రశ్నకు అద్భుతంగా రాస్తే 6.5, సాధారణంగా రాస్తే 5-5.5, లేదా ఎలాంటి విషయం లేకుండా రాస్తే 3-4 మార్కులు వేస్తారు. ఇది అందరు పాటించే పద్ధతి. కానీ, మొన్న వచ్చిన గ్రూప్-1 మార్కులు టెన్త్ క్లాస్ విద్యార్థుల మార్కులకు పోటీగా వేయడమనేది ఒక విచిత్రం. ఇదిలా ఉంటే, మరికొందరు కొన్ని సబ్జెక్టులు బాగా రాసినప్పటికీ 150కి కేవలం 45-55 మార్కులు కూడా దాటలేదు. ముఖ్యంగా 420-460 మార్కులు సాధించిన అభ్యర్థులకు వ్యాసరూపం (పేపర్-1), తెలంగాణ ఉద్యమ పేపర్ (పేపర్-6) మూల్యాంకనం కొంప ముంచింది. ఈ రెండు పేపర్ల మూలా ్యంకనం సరిగా జరగకపోవడం వల్ల కొందరికి నష్టం జరిగింది. ఈ పేపర్లలో ఎవరికైతే ఎక్కువ మార్కులు వచ్చాయో వారు 480 మార్కుల పైన సాధించారు. వాస్తవానికి అభ్యర్థులందరూ తెలంగాణ ఉద్యమం పేపర్‌కు సంబంధించి జవాబులు బాగా రాస్తారు. కానీ, ఎందుకు ఈ వ్యత్యాసం వచ్చిందో అర్థం కావడం లేదు. మాకు ఉన్న సమాచారం మేరకు రెండవసారి మూల్యాంకనం దశలో ఈ 480, 500 పైచిలుకు మార్కులు సాధించిన అభ్యర్థులకు భారీగా మార్కులు పడ్డాయని తెలిసింది. ఒక్కో జవాబుకు కనీసం ఒక్క మార్కు పడినా 60-70 ప్రశ్నలకు ఒకే సారి 70 మార్కులు పెరిగే ఆస్కారం ఉంటుంది. దీనివల్ల అభ్యర్థులు 480, 490, 520, 530 వరకు చేరుకోగలిగారని సమాచారం. జనరల్ ర్యాంకింగ్ లిస్టులో విచిత్రమైన మార్కులు: రాత పరీక్షలకు, ఆబ్జెక్టివ్ టైప్ పరీక్షలకు చాలా వ్యత్యాసం ఉంటుంది. రాత పరీక్షలో అభ్యర్థులకు ఒకే తరహా మార్కులు చాలా అరుదుగా వస్తుంటాయి. కానీ, టీజీపీఎస్సీ విషయంలో సేమ్ మార్క్స్ ఎంతమందికైనా రావచ్చు అనుకోవాలి. 451 మార్కులు 31 మందికి, 450 మార్కులు 18 మందికి, 452 మార్కులు 22 మందికి, 453 మార్కులు 19 మందికి, 454 మార్కులు 15 మందికి, 456 మార్కులు 20 మందికి.. ఇలా 500 వరకు ఒకే మార్కులు అనేకమంది అభ్యర్థులకు వచ్చాయి. ఇదొక విడ్డూరం. 500 మార్కులు దాటినవారి సంఖ్య 52. ఇదింకో విచిత్రం. దీని ద్వారా ఈ రోజు 450 వచ్చిన అభ్యర్థులు అంటే మొత్తం గ్రాస్ మార్కుల్లో (900) సగం 50 శాతం సాధించిన అభ్యర్థులకు కూడా ఉద్యోగం రాని పరిస్థితి ఈ టీజీపీఎస్సీ కమిషన్ కల్పించింది. ఇవే మార్కులు దేశంలోని ఇతర రాష్ట్రాల పరీక్షల్లో సాధిస్తే రాష్ట్ర టాపర్‌గా ఉండేవారు. కానీ, మన రాష్ట్రంలో ఉద్యోగం కూడా రాని పరిస్థితి. ఇంతటి అడ్డగోలుగా, ఒక నియమం, నిబంధన అంటూ లేకుండా మూల్యాంకనం చేసిన టీజీపీఎస్సీ వేలాది మంది అభ్యర్థులను మోసానికి గురిచేసింది. అందుకే వారు, కమిషన్ తీరుపై మండిపడుతున్నారు. న్యాయం కోసం ఎదురుచూపు: ఇంత ఘోరంగా మూల్యాంకనం చేసిన టీజీపీఎస్సీ ఈరోజు ఎంతోమంది అభ్యర్థుల రోదనకు కారణమైంది. అందుకే, ఇప్పటికైనా రీ వ్యాల్యూయేషన్ చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే ఒక కేసు కోర్టులో ఉన్నందున కోర్టు సైతం కమిషన్‌కు కౌంటర్ దాఖలు చేయడానికి 4 వారాల గడువును ఇచ్చింది. ఇంతలోనే జీఆర్ఎల్‌ను విడుదల చేసింది. కోర్టు పరిధిలోనే అనేకమంది అభ్యర్థులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని న్యాయమూర్తులను కోరుతున్నాం.

# బుల్డోజర్‌పై సుప్రీం మండిపాటు



యూపీలోని ప్రయాగరాజ్ కూల్చివేతలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు 'బుల్డోజర్ న్యాయ' విధానానికి చెంపపెట్టు లాంటిదే. ఆరోపణలు, అపోహలతో అర్థరహితంగా ఇండ్లను కూల్చడంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. మన దేశంలో ఎవరైనా, ఏదైనా కేసులో దోషులుగా తేలితే వారి ఇండ్లను కూల్చాలని చెప్పే చట్టం ఏదీ లేదు. అలాంటి చట్టం తేవడానికి ప్రయత్నించినా అది రాజ్యాంగ విరుద్ధమే. ఇది కనీసం ఇంగితానికి అర్థమయ్యే విషయం. కానీ, యూపీ సర్కారు మాత్రం అర్థం పర్థం లేని కారణాలతో ఇండ్లు కూల్చివేసి పిల్లాపాపలను రోడ్డు పాల్జేసింది. 'ఇలా ఇండ్లు కూల్చివేయడం అమానుషం' అని సుప్రీం తప్పుబట్టింది. ప్రాథమిక హక్కు కిందికి వచ్చే జీవించే హక్కులో ఆవాస హక్కు ఓ విడదీయరాని భాగం. ఆ హక్కును యూపీ సర్కార్ చర్య కాలరాస్తున్నదని సుప్రీం ఘాటైన వ్యాఖ్యలు చేసింది. అం తేకాకుండా, ప్రయాగ్‌రాజ్ బాధితులకు కుటుంబానికి రూ. 10 లక్షల పరిహారం చెల్లించాలని ఆదేశించడం విశేషం. 'ఇదొక ఫ్యాషన్'గా మారకూడదని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించడం గమనార్హం. మనది రాజ్యాంగబద్ధ పాలన సాగే ప్రజాస్వామిక దేశం. నేరము-శిక్షలు ఖరారు చేయడానికి మనకు చట్టాలున్నాయి. న్యాయ వ్యవస్థలున్నాయి. శిక్షాస్మృతులున్నాయి. ఎంతటి నేరస్థుడినైనా తగిన రీతిలో విచారణ జరిపి శిక్షించాలని చెప్పే నిబంధనలున్నాయి. కానీ, ఈ నిబంధనలేవీ యూపీలోని బీజేపీ సర్కార్‌కు పట్టవనుకోవాలా? మరి బుల్డోజర్ న్యాయం అనే వైపరీత్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఎవరైనా నేరం చేస్తే ఆ వ్యక్తినే శిక్షించాలి. కానీ, ఈ నేరస్థుల ఇండ్ల మీదకు బుల్డోజర్లను తోలుతున్నది యూపీ సర్కార్. ఉగ్రవాద కార్యకలాపాలు లేదా నేరపూరిత చర్యలతో సంబంధం ఉన్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులకు చెందిన ఇండ్లను ఉన్నపళంగా నేలమట్టం చేస్తున్నారు. దీనికి 'సత్వర న్యాయం' అనే బిరుదు కూడా తగిలించుకున్నారు. కానీ, ఇది అన్యాయమే. కేవలం కేసులు దాఖలైతే చాలు బుల్డోజర్లు కదులుతాయి. యాజమాన్యం విస్పష్టంగా తేలకపోయినా ఇండ్లు నేలమట్టమవుతాయి. ఇలా ఇష్టారాజ్య కూల్చివేతలపై తీవ్రస్థాయిలో ఆందోళనలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. మరీ ముఖ్యంగా మైనారిటీలను భీతావహులను చేసేందుకే ఈ విధానాన్ని అనుసరిస్తున్నారనే ఆరోపణలూ ఉన్నాయి. నిజానికి ఈ బుల్డోజర్ జాడ్యం దేశమంతటా భయాందోళనలు సృష్టిస్తున్నది. మొదట్లో బీజేపీ రాష్ట్రాలకు పరిమితమైనా ఆ తర్వాత కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకూ విస్తరించింది. తెలంగాణలో హైడ్రా పేరిట జరుగుతున్న కూల్చివేతలూ ఆ కోవలోకే వస్తాయి. కానీ, చాలీచాలని సమయంతో నోటీసులిచ్చి, కోర్టు సెలవు దినాల్లో కూల్చివేతలు చేపట్టడం వంటి కుటిల విధానాలు ఇక్కడా అమలవుతున్నాయి. కూల్చివేతల సమయంలో ఓ అమ్మాయి బడి పుస్తకాలతో వీధిలోకి పరుగెత్తే దృశ్యాలు కలచివేశాయని సుప్రీంకోర్టు పేర్కొన్నది. అలాంటి దృశ్యాలే హైదరాబాద్ మహా నగరంలోనూ హైడ్రా కూల్చివేతల్లో ఆవిష్కృతమయ్యాయి. పలు సందర్భాల్లో న్యాయస్థానాలూ మందలించినా హైడ్రా తీరు మారకపోవడం మనం చూశాం. ఇంలాటి విశృంఖల విధ్వంసాలు ఇంకానా ఇకపై సాగవనేదే విస్తృతార్థంలో సుప్రీంకోర్టు తీర్పు సారాంశం.

# అధిక ఖర్చులతో సాగు భారం

అన్నదాత ఆర్థిక పరిస్థితి దేశ శ్రేయస్సు మీద ఆధారపడుతుంది. అందుకే, 'అన్నదాత సుఖీభవ' అంటూ రైతు శ్రేయస్సును కోరుకుంటాం. అయితే, ఆరుగాలం కష్టపడ్డా కర్షకులు ఆర్థికంగా వెనుకబడటంతో వారికి కన్నీళ్లే మిగులుతున్నాయి. ఆధునిక వ్యవసాయం వల్ల ఖర్చులు పెరిగి సాగు మరింత భారమవుతున్నది. మరోవైపు పెరుగుతున్న దేశ జనాభాకు ఆహార భద్రత కల్పించడం తప్పనిసరి. దేశ ఆహారభద్రతను కాపాడుకోవడానికి రైతులకు అధిక దిగుబడినిచ్చే విత్తనాలు, ఎరువులను 1960 హరిత విప్లవం పరిచయం చేసింది. దీంతో దేశ వ్యవసాయరంగ ముఖచిత్రం మారింది. అయితే, హరిత విప్లవం వల్ల ఉత్పత్తి పెరిగినప్పటికీ ఎరువులు, పురుగుమందులను ఎక్కువగా వాడటంతో నేల సారం కోల్పోయి భూమి బంజరుగా మారి, సాగు ఖర్చు పెరిగింది. ప్రాచీన భారతంలో సాగుకు తక్కువ ఖర్చయ్యేది. ఆ కాలంలో సాగుకు అవసరమయ్యే విత్తనం, ఎరువులు, శారీరక శ్రమ, సంప్రదాయ నీటి పారుదలను అవలంబించి సాగు చేయడం ద్వారా ఖర్చు తక్కువగా ఉండి అధిక దిగుబడుల వల్ల రైతు లాభపడేవాడు. 11వ వ్యవసాయ జనాభా లెక్కల ప్రకారం (2021-22) తెలంగాణలో చిన్న, సన్నకారు రైతులు దాదాపు 91.4 శాతం (4.94 ఎకరాల కంటే తక్కువ) ఉండి 68.2 శాతం (43 లక్షల హెక్టార్లు) భూమి సాగు చేస్తున్నారు. మరోవిధంగా చెప్పాలంటే రాష్ట్ర ప్రజలకు అన్నం పెట్టడంలో సింహభాగం చిన్న, సన్నకారు రైతులే కీలక పాత్ర పోషిస్తున్నారు. అధికారిక లెక్కల ప్రకారం దేశంలో పంట ఉత్పత్తికి సగటు నెలవారీ ఖర్చు రూ. 2,959 కాగా, మన రాష్ట్రంలో సగటు నెలవారీ పంటల ఉత్పత్తికి అయ్యే ఖర్చు రూ. 6,543 ఇది దేశ సగటు కంటే రెండింతలు అధికం. అందుకు ప్రధాన కారణాలు ఎరువులు, పురుగుమందుల వినియోగం పెరగడమే కాకుండా, వాటికి అయ్యే ఖర్చు పెరగడంతో పాటు వ్యవసాయ కూలీల వేతనాలు పెరిగి సాగుకు అధిక ఖర్చవుతుంది. మన రాష్ట్రంలో పంట ఉత్పత్తికి అవసరమయ్యే వివిధ రకాల ఇన్‌పుట్‌లకు సగటు నెలవారీ ఖర్చులలో విత్తనానికి 7.6 శాతం, ఎరువులకు 21.8 శాతం, సస్యరక్షణకు 14.2 శాతం, కౌలుకు 3.3, కూలీలకు 25.4, ఇతర ఖర్చులకు 27.7 శాతం ఖర్చవుతున్నది. (2018-19). రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం చూసినట్లయితే, 2021-22లో దేశ సగటుగా ఎరువుల వినియోగం హెక్టారుకు 141.2 కిలోలు కాగా మన రాష్ట్రంలో సగటున ఒక్క హెక్టారుకు 229 కిలోల ఎరువులను (ఎన్‌పీకే) వినియోగించడంతో దేశంలోనే అత్యధికంగా ఎరువులు వాడుతున్న రాష్ట్రాల్లో 3వ స్థానంలో నిలిచింది. జిల్లాలవారీగా ఎరువుల (ఎన్‌పీకే) వాడకంలో నల్గొండ, నిజామాబాద్, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలలో అత్యధికంగా వాడుతున్నారు (2021-22). అదే విధంగా 2023-24లో దేశవ్యాప్తంగా రసాయన పురుగుల మందులు 55235.85 మెట్రిక్ టన్నులు వాడగా మన రాష్ట్రం 4,920 మెట్రిక్ టన్నులు వినియోగించి దేశంలో నాలుగవ అత్యధిక రసాయన పురుగుల మందులు వాడే రాష్ట్రంగా నిలిచింది. 2014-15లో భారత సాధారణ వ్యవసాయ కూలి సగటు వార్షిక రోజువారీ వేతనం రూ. 268 ఉండగా, తెలంగాణలో రూ. 256 ఉండేది, అయితే 2022-23 నాటికి భారత సాధారణ వ్యవసాయ కూలి సగటు వార్షిక రోజువారీ వేతనం రూ. 394.52 కాగా తెలంగాణలో రూ. 465.56కు చేరింది. ఈ నేపథ్యంలో సాగు భారాన్ని అధిగమించి చౌకైన సాగును అవలంబించాలి. అందుకు నేటి ఆధునిక ప్రపంచంలో కచ్చితమైన వ్యవసాయం చేయడం తప్పనిసరి. అందుబాటులో ఉన్న ప్రతి వనరును తెలివిగా వినియోగించుకోవాలి. అయితే, దేశవ్యాప్తంగా సాగుకు సంబంధించిన సాంకేతిక సలహా పొందుతున్న వ్యవసాయ కుటుంబాలు సుమారుగా 45 శాతం మాత్రమే. రైతులు అనేక విధాలుగా వ్యవసాయ సమాచారం పొందుతున్నారు. అందులో ప్రధానంగా ఆదర్శ రైతు నుంచి 20.3 శాతం, ఇన్‌పుట్ డీలర్ల నుంచి 19.1 శాతం, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా 12.3 శాతం సమాచారాన్ని పొందుతున్నారు. అయితే రైతులు ప్రాథమికంగా ఎరువులు, పురుగుమందుల కొనుగోలు కోసం డీలర్లను సంప్రదిస్తున్నారు. ప్రైవేట్ సంస్థల సిఫారసు మేరకు పంటకు కావలసిన దానికంటే అధిక మోతాదులో రైతులకు డీలర్లు సూచిస్తున్నారు. పంటల దిగుబడికి పోషకాలు కీలక పాత్ర పోషిస్తాయి. అందువల్ల పంటకు సరిపడా మోతాదులో పోషకాలందించాలి. సూక్ష్మ స్థాయిలో, పోషకాల వాడకమనేది దేశంలో వివిధ ప్రాంతాలకు వివిధ రకాల మోతాదులో నేలల రకాలు, పంటలు, వాతావరణ పరిస్థితుల మీద ఆధార పడి ఉంటుంది. హరిత విప్లవం తర్వాత దీర్ఘకాలికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల ముఖ్యంగా నత్రజని సంబంధిత ఎరువులు నిరంతరం అధిక మోతాదులో ఉపయోగించడం వల్ల నత్రజని ఎరువులకు పంటల ప్రతిస్పందన తక్కువ కావడం పాటు ఇతర ప్రధాన, సూక్ష్మ పోషకాల లోపాలకు గురై నేల ఆరోగ్యం, పంట ఉత్పాదకతపై హానికరమైన ప్రభావం చూపిందని పలురకాల పరిశోధనల్లో తేలింది. అందువల్ల ఎరువుల వాడకాన్ని రైతు స్థాయిలో నేల పరీక్ష ఆధారిత సమతుల్య, సమగ్ర పోషక నిర్వహణను సిఫారసు మేరకు ఎరువులను విభజించి వేయడం, నెమ్మదిగా విడుదల చేసే ఎన్-ఎరువులు, నైట్రిఫికేషన్ ఇన్హిబిటర్ల వాడకం, కాలానుగుణంగా పప్పుధాన్యాల పంటలను పండించడం ద్వారా సహజంగా నేలలు సారవంతమౌతాయి. ప్రపంచలో పారిశ్రామికీకరణ ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందిన దేశాలు సుమారు 75 శాతం పైగా వ్యవసాయ యాంత్రీకరణ సాధించాయి. ఆ స్థాయి ఇప్పటికీ 40-50 శాతం మధ్య ఉంది. భారతీయ వ్యవసాయ సమాజంలో వ్యవసాయ యాంత్రీకరణను స్వీకరించడం చాలా అవసరం. సాగు ఖర్చు తగ్గించుకోవడాని కూలీలకు ప్రత్యామ్నాయంగా వ్యవసాయ రంగాన్ని యాంత్రీకరించడం వల్ల సాధ్యమవుతుంది. ఇది రైతుల సామాజిక, ఆర్థిక, భౌగోళిక పరిస్థితులు, పండించే పంటలు, నీటిపారుదల సౌకర్యాల వంటి వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది. అయితే సాగు యంత్రాల, పరికరాల ప్రారంభ ఖర్చులు అత్యధికంగా ఉండటం చేత చిన్న, సన్నకారు రైతులు సాగులో యాంత్రీకరణకు దూరమవుతున్నారు. ఈ తరుణంలో చిన్న, సన్నకారు రైతుల సాగు భారాన్ని తగ్గించాలంటే, అందుబాటులో ఉన్న అన్నిరకాల వ్యవసాయ సంబంధిత సాంకేతిక సమాచారాన్ని ప్రతి రైతుకు అందించాలి. ప్రభుత్వమే ప్రతి మండలానికి ఒక్కటి చొప్పున నేల పరీక్షా ప్రయోగశాలను ఏర్పరచాలి. భూమిలోని పోషకాలను నిర్ధారించి అందుకనుగుణంగా వ్యవసాయ అధికారులు సిఫారసు చేయాలి. అంతేకాకుండా, సేంద్రీయ, జీవ ఎరువుల ఉత్పత్తి వాడకంపై రైతులకు విస్తృత స్థాయిలో శిక్షణ ఇవ్వాలి. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు ముందుకువచ్చి ప్రతి మండల పరిధిలో 'కస్టమ్ హైరింగ్ సెంటర్లు' ఏర్పాటుచేసి చిన్న, సన్నకారు రైతులకు తక్కువ ఖర్చులతో సాగుయంత్రాలు, పరికరాలు అందించాలి. అప్పుడే కూలీల ఖర్చులు తగ్గి సాగు బాగుపడుతుంది.

భారీ నష్టాలతో మొదలైన

# స్టాక్ మార్కెట్లు.. టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే




అంతర్జాతీయ మార్కెట్లలో బలహీన సంకేతాలు, శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ నేపథ్యంలో దేశీయ సూచీలు సోమవారం ఉదయం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఈ వారంలో 5,6 తేదీలలో ఆర్బీఐ ద్రవ్యపరపతి మీటింగ్ జరగనుంది. కీలక వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తత పాటిస్తున్నారు. ఆదాయపు పన్ను తగ్గింపు కారణంగా ఏఫ్ఎమ్‌సీజీ, బడ్జెట్ కేటాయింపుల వల్ల వ్యవసాయ ఆధారిత స్టాక్స్ మాత్రమే లాభాల్లో కొనసాగుతున్నాయి. శనివారం ముగింపు (77, 505)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం 500 పాయింట్లకు పైగా నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత నష్టాల్లోకి జారుకుంది. ఒక దశలో దాదాపు 750 పాయింట్లు కోల్పోయి 76, 756 వద్ద కనిష్టానికి చేరుకుంది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో 672 పాయింట్లు కోల్పోయి 76, 833 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదులుతోంది. ప్రస్తుతం 239 పాయింట్ల నష్టంతో 23, 243 వద్ద కొనసాగుతోంది. సెన్సెక్స్‌లో పీఐ ఇండస్ట్రీస్, నైకా, యూపీఎల్, టీవీఎస్ మోటార్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. హుడ్కో, మదర్సన్, సైమన్స్, భారత్ ఎలక్ట్రానిక్స్ షేర్లు భారీ నష్టాల్లో ఉన్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 725 పాయింట్ల నష్టాంతో కొనసాగుతోంది. బ్యాంక్ నిఫ్టీ 479 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ ప్రస్తుతానికి 87.16గా ఉంది.

# ఎయిరిండియా 'నమస్తే వరల్డ్' ఆఫర్

రూ.1,499కే విమాన టికెట్




ఎయిరిండియా "నమ స్తే వరల్డ్" పేరిట ఆకర్షణీయమైన ఆఫర్‌ను ప్రకటించింది. అన్ని రకా ల క్లాస్‌లకు ఇది వర్తిస్తుంది. శనివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన ఈ టికెట్ల విక్రయం గురువారం అర్ధరాత్రి వరకు అందుబాటులో ఉంటుంది. ఈ టికెట్లపై కస్టమర్లు ఫిబ్రవరి 12వ తేదీ నుంచి అక్టోబరు 31వ తేదీ మధ్యలో తమకు అనుకూలమైన ఏ తేదీల్లో అయినా ప్రయాణించవచ్చు. విదేశీ గమ్యాలను ఎంచుకునే వారు విదేశీ కరెన్సీలో కూడా చెల్లింపులు చేయవచ్చు. దేశీయంగా ఎకానమీ క్లాస్ ధర రూ.1,499, ప్రీమియం ఎకానమీ ధర రూ.3,749, బిజినెస్ క్లాస్ ధర రూ.9,999గా నిర్ణయించారు. అలాగే అంతర్జాతీయ గమ్యాలకు ఎకానమీ క్లాస్ రూ.12,577, ప్రీమియం ఎకానమీ క్లాస్ రూ.16,213, బిజినెస్ క్లాస్ ధర రూ.20,870గా ప్రకటించింది.

# అనిశ్చితికి తెర!




దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం రేంజ్ బౌండ్ నుంచి లాభాల్లో చలించే అవకాశం ఉంది. యూఎస్ ఫెడ్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ వడ్డీ రేట్ల అంశం ముగిసింది. తాజాగా మోదీ సర్కార్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది...

**అనిశ్చితికి తెర!**

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారం రేంజ్ బౌండ్ నుంచి లాభాల్లో చలించే అవకాశం ఉంది. యూఎస్ ఫెడ్ రిజర్వ్, యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్ వడ్డీ రేట్ల అంశం ముగిసింది. తాజాగా మోదీ సర్కార్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. దీంతో మార్కెట్లలో అనిశ్చితికి తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇకపై జియో పొలిటికల్ పరిస్థితులు, ట్రంప్ టారిఫ్సను బట్టి మార్కెట్లు కదలాడొచ్చు. బడ్జెట్ నేపథ్యంలో ఫైనాన్స్, డిఫెన్స్, ప్రభుత్వ రంగ సంస్థలు, ఇన్‌ఫ్రా, అగ్రి షేర్లు పుంజుకునే అవకాశం ఉంది. ఫియర్ ఇండెక్స్ విక్స్ మళ్లీ 15 శాతం దిగువకు చేరింది.

**స్టాక్ రికమండేషన్స్**

**ఫీనిక్స్ మిల్స్:** ఈ షేరు ప్రస్తుతం ఆకర్షణీయమైన ధరల్లో లభిస్తోంది. మంచి రివార్డు రేషియోతో దొరుకుతున్నాయి. తాజా ఆర్థిక ఫలితాలు బాగానే ఉన్నాయి. రిలేటివ్ స్ట్రెంత్ పెరుగుతోంది. చివరి ఆరు సెషన్లలో ఈ షేరు 21 శాతం మేర లాభపడటం గమనార్హం. గత శనివారం రూ.1,764 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.1,700 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,950/ 2,000 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,650 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**కావేరీ సీడ్స్:** జీవితకాల గరిష్ఠం తర్వాత ఈ కౌంటర్‌లో 32 శాతం మేర దిద్దుబాటు జరిగింది. కొన్ని నెలల సుదీర్ఘ కన్సాలిడేషన్ తర్వాత చక్కని మూమెంటమ్ ప్రదర్శిస్తోంది. నిఫ్టీతో పోలిస్తే జోరు కనబరుస్తోంది. ప్రస్తుతం ఆకర్షణీయమైన జోన్‌లో లభిస్తోంది. గత శనివారం రూ.965 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో ఇన్వెస్టర్లు రూ.940 శ్రేణిలో ప్రవేశించి రూ.1,050 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.910 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**కార్ ట్రేడ్:** నష్టాల మార్కెట్లు ఈ షేరు పటిష్ఠతను ప్రదర్శించింది. డిసెంబరు త్రైమాసిక ఫలితాల తర్వాత మెరుగైన వాల్యూమ్‌తో పుంజుకుంది. ఐపీఓ గరిష్ఠ స్థాయిని బ్రేక్ చేసి నిలదొక్కుకుంది. ఈపీఎస్, నికర లాభం పెరగటం సానుకూల అంశాలు. గత శనివారం ఈ షేరు రూ.1,766 వద్ద క్లోజైంది. మదుపరులు ఈ కౌంటర్‌లో రూ.1,700 శ్రేణిలో పొజిషన్ తీసుకుని రూ.1,950 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.1,660 స్థాయిని స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**ఇమామీ లిమిటెడ్:** తృతీయ త్రైమాసిక ఫలితాలు మెరుగ్గా ఉండటంతో ఈ షేరు టర్న్ అరౌండ్ అయ్యింది. జీవిత కాల గరిష్ఠం నుంచి 40 శాతం పతనమైన ఈ షేరు చివరి ఏడు సెషన్లలో 17 శాతం మేర పెరిగింది. గత శనివారం రూ.625 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లోకి మదుపరులు రూ.610 వద్ద పొజిషన్ తీసుకుని రూ.740 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.575 స్థాయిని కచ్చితమైన స్టాప్‌లాసగా పెట్టుకోవాలి.

**హీరో మోటో:** జీవితకాల గరిష్ఠం నుంచి 35 శాతం మేర పతనమైన ఈ షేరు ప్రస్తుతం ఆకర్షణీయమైన జోన్‌లో దొరుకుతున్నాయి. కీలకమైన రూ.4,000 స్థాయిలో మద్దతు లభించటంతో టర్న్ అరౌండ్ అయ్యింది. ఆర్థిక ఫలితాల విడుదల సమీపిస్తుండటంతో చివరి ఐదు సెషన్ల నుంచి లాభాల్లోనే ముగుస్తున్నాయి. గత శనివారం రూ.4,402 వద్ద ముగిసిన ఈ కౌంటర్‌లో మదుపరులు రూ.4,375 స్థాయిలో పొజిషన్ తీసుకుని రూ.4,800 టార్గెట్ ధరతో కొనుగోలు చేసే విషయాన్ని పరిశీలించవచ్చు. అయితే రూ.4,325 స్థాయిని స్టాప్‌లాస్‌గా పెట్టుకోవాలి.

# జీవనశైలి ద్రవ్యోల్బణం



ఇన్ఫోగ్రాఫిక్

ఉద్యోగంలో చేరిన కొత్తలో వచ్చిన కొద్ది జీతంతోనే సర్దుకుపోతారు. కెరీర్‌లో, జీతాల్లో కాస్త వృద్ధి కనిపించగానే జీవనశైలిని మారిపోతుంది. ఇప్పుడు కాకపోతే మరింకెప్పుడు అని ఖర్చులకు పోతారు. అంతేతప్ప ఎక్కువగా వచ్చిన మొత్తాన్ని పొదుపుగా మార్చుకోవాలని మాత్రం అనుకోరు. కానీ, ప్రైవేటు కొలువుల్లో ఉద్యోగం ఊడిపోవడం, ఆదాయం తగ్గిపోవడం వంటి రిస్కులు ఉంటాయి. దీంతో దుబారాకు అలవాటు పడ్డవాళ్లు%ా% ఒక్కసారిగా పైసలకు కటకట ఏర్పడటంతో కష్టాలకు తట్టుకోలేరు. కాబట్టి, ఈ వాస్తవాన్ని గ్రహించి జీతాన్ని వాడుకోవాలి. అనవసరంగా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకూడదు. జీతం పెరిగే కొద్దీ ఖర్చులను కూడా అతిగా పెంచుకునే పద్ధతిని 'లైఫ్ స్టయిల్ క్రీప్', 'లైఫ్ స్టయిల్ ఇన్‌ఫ్లేషన్' అంటారు. ఇదెంతవరకు సాగుతుందంటే చివరికి మన దగ్గర పొదుపు కోసం పైసలే ఉండని స్థితికి చేరుకుంటుంది. అంటే ఇదో జీవనశైలి ద్రవ్యోల్బణం అన్నమాట.

**కారణాలుజి**

'ఇప్పుడు కొనండి, తర్వాత చెల్లించండి' అనే మార్కెటింగ్ వ్యూహాలు, క్రెడిట్ కార్డులు, ఈఎంఐలు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండటం. దీంతో ధర ఎక్కువగా ఉన్న వస్తువులను అవసరం ఉన్నా లేకపోయినా సులువుగా కొనేస్తారు. ఆదాయం హరించుకుపోయేలా చేసుకుంటారు. విలాసవంతమైన జీవితాన్ని కోరుకోవడం కూడా దీనికి ఓ కారణం. నవతరం (జనరేషన్ జడ్, మిలీనియల్స్) సోషల్ మీడియా వేదికగా సాగే సౌందర్యం, ఫిట్‌నెస్, ఆరోగ్య సంరక్షణ చిట్కాలకు ప్రాధాన్యం ఇవ్వడం. తమకంటే మరింత మెరుగైన జీవిత విధానం ఉన్నవారితో పోల్చుకోవడం. ఇతరులు విలాసంగా, హాయిగా బతికేస్తుంటే%ా% తామెందుకు మామూలుగా ఉండిపోవాలనే తత్వం కూడా లైఫ్‌స్టయిల్ ఇన్‌ఫ్లేషన్‌కు కారణమవుతుంది.

**ఇలా తగ్గించుకోండి..**

ఇంటి అద్దె, కిరాణా సరకులు, రవాణా ఖర్చులు, ఇతర ఖర్చుల కోసం ప్రాధాన్యంతో కూడిన బడ్జెట్ తయారుచేసుకోవాలి. తాత్కాలిక ఆనందాన్ని, గుర్తింపును తెచ్చిపెట్టే కొనుగోళ్లను వాయిదా వేసుకోవాలి. ఆర్థిక సుస్థిరత్వం, దీర్ఘకాలిక సంతృప్తికి చోటివ్వాలి. మనకు తేలిగ్గా అందుబాటులో లేని సౌకర్యాల కోసం డబ్బును పొదుపుచేయండి. ఇలాచేస్తే దుబారాకు అవకాశం ఉండదు. అనవసర ఖర్చుల గురించి తెలుసుకునేందుకు మీ పర్సు ఎలా ఖాళీ అయిపోతున్నదో గమనించుకోండి.

**ఎవరిలో..**

ముఖ్యంగా నవతరం ఉద్యోగుల్లో ఈ తత్వం అధికంగా కనిపిస్తుంది. దీనికి కొవిడ్- 19 మహమ్మారి తోడైంది. దీంతో ఆరోగ్యం కోసం ఆహారం, ఫిట్‌నెస్, వైద్యం ఖర్చులు పెంచుకుంటున్నారు. ఇలా ఆరోగ్యంపై శ్రద్ధతో ఖర్చులు పెంచుకోవడాన్ని 'హెల్తీ లైఫ్ స్టయిల్ క్రీప్' అంటారు.

## 84 వేలు దాటేసిన బంగారం.. ఈ రోజు

# బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే

బంగారం వెండి ధరలు ఆల్‌టైమ్ గరిష్టానికి చేరవవుతున్నాయి. కొన్ని రోజుల క్రితం వరకు 80 వేలకు దిగువన కొనసాగిన బంగారం ఒక్కసారిగా పెరిగిపోయింది. కేంద్ర ప్రభుత్వం బంగారం దిగుమతులపై పన్నును పెంచబోతుండడమే దీనికి కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (ఫిబ్రవరి 3న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 84, 480కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 77, 440కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 84, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 77, 590కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 84, 480కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 77, 440కి చేరింది. వెండి ధరలు భారీగా పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)

హైదరాబాద్‌లో రూ. 84, 480, రూ. 77, 440
విజయవాడలో రూ. 84, 480, రూ. 77, 440
ఢిల్లీలో రూ. 84, 630, రూ. 77, 590
ముంబైలో రూ. 84, 480, రూ. 77, 440
వడోదరలో రూ. 84, 530, రూ. 77, 490
కోల్‌కతాలో రూ. 84, 480, రూ. 77, 440
చెన్నైలో రూ. 84, 480, రూ. 77, 440
బెంగళూరులో రూ. 84, 480, రూ. 77, 440
కేరళలో రూ. 84, 480, రూ. 77, 440
పుణెలో రూ. 84, 480, రూ. 77, 440



ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)
హైదరాబాద్‌లో రూ. 106, 900
విజయవాడలో రూ. 106, 900
ఢిల్లీలో రూ. 99, 400
చెన్నైలో రూ. 106, 900
కోల్‌కతాలో రూ. 99, 400
కేరళలో రూ. 106, 900
ముంబైలో రూ. 99, 400
బెంగళూరులో రూ. 99, 400
వడోదరలో రూ. 99, 400
అహ్మదాబాద్‌లో రూ. 99, 400

గమనిక: పైన పేర్కొన్న బంగారం, వెండి రేట్లు ఎప్పటికప్పుడూ మారుతుంటాయి. కాబట్టి వీటిని కొనుగోలు చేసే సమయంలో మళ్లీ ధరలు తెలుసుకోవాలని సూచన.

# ట్రంప్.. టారిఫ్.. టెర్రర్!



**అమెరికా అధ్యక్షుడి సుంకాల మోత..**
**వాణిజ్య యుద్ధ భయాలతో గజగజ**
**ఈక్విటీ మార్కెట్ సూచీలు కుదేలు**
**సరికొత్త రికార్డు కనిష్ఠానికి రూపాయి**
**ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి బంగారం**
**మళ్లీ ఎగబాకుతున్న ముడి చమురు**

అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేశాడు. చైనా, కెనడా, మెక్సికో.. ఇలా ఒక్కో దేశంపై వరుసపెట్టి సుంకాల మోత మోగించేస్తున్నాడు. దాంతో ఆ దేశాలూ ప్రతికార చర్యలకు సిద్ధమవుతున్నాయి. ఇది అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి దారితీయవచ్చని మార్కెట్ వర్గాలు భయాందోళనలకు గురవుతున్నాయి. ఈక్విటీ పెట్టుబడులను వారు పెద్దఎత్తున వెనక్కి తీసుకుంటుండటంతో ప్రపంచ మార్కెట్లు నష్టాల్లో పయనిస్తున్నాయి. మరోవైపు టారిఫ్ షాక్‌తో మన కరెన్సీ మరింత బక్కచిక్కింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ సరికొత్త జీవిత కాల కనిష్ఠానికి పతనమైంది. ఇలాంటి ప్రతికూల పరిస్థితుల్లో భద్రమైన పెట్టుబడి సాధనంగా పేరున్న బంగారానికి డిమాండ్ పెరగడంతో ధరలు ఆల్‌టైమ్ గరిష్ఠానికి ఎగబాకాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలూ మళ్లీ పుంజుకుంటున్నాయి. పరిస్థితులు ఇలాగే



కొనసాగితే రూపాయి మరింత క్షీణించవచ్చని, పసిడి పరుగు ఆపక పోవచ్చని విశ్లేషకులంటున్నారు.

**ఆరంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 750 పాయింట్లు డౌన్**

ప్రామాణిక ఈక్విటీ సూచీలు సోమవారం భారీ నష్టాలతో ట్రేడింగ్ ఆరంభించాయి. సెన్సెక్స్ ఒక దశలో 749.87 పాయింట్లు కోల్పోయి 76,756.09 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. మధ్యాహ్నం నుంచి కాస్త కోలుకున్న సూచీ.. 319.22 పాయింట్ల నష్టంతో 77,186.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 121.10 పాయింట్లు కోల్పోయి 23,361.05 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లోని 30 నమోదిత కంపెనీల్లో 20 నష్టపోయాయి. ఎల్ అండ్ టీ షేరు 4.64 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్, ఎన్‌టీపీసీ షేర్లు 2 శాతానికి పైగా విలువను కోల్పోయాయి. ప్రధాన షేర్లతో పోలిస్తే చిన్న, మధ్య స్థాయి కంపెనీల స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి అధికమైంది. దాంతో బీఎసఈ స్మాల్‌క్యాప్ సూచీ 1.77 శాతం, మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.89 శాతం పతనమయ్యాయి. రంగాల వారీ సూచీల్లో క్యాపిటల్ గూడ్స్ అత్యధికంగా 4.29 శాతం క్షీణించగా.. ఇండస్ట్రియల్స్ 3.79 శాతం, పవర్ 3.30 శాతం నష్టపోయాయి. ఆయిల్ అండ్ గ్యాస్, ఎనర్జీ ఇండెక్స్‌లు 2 శాతానికి పైగా నష్టపోయాయి. బీఎసఈలో మొత్తం 4,184 కంపెనీల షేర్లు ట్రేడవగా.. 2,962 నేలచూపు చూశాయి. 1,075 లాభపడగా..147 యథాతథంగా ముగిశాయి. 117 కంపెనీల షేర్లు ఏడాది కనిష్ఠానికి జారుకోగా.. 3 స్టాక్స్ లోయర్ సర్క్యూట్‌ను తాకాయి. కాగా, మదుపరుల సంపదగా పరిగణించే బీఎసఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.419.54 లక్షల కోట్లకు (4.82 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది.

**రూ.87 దాటిన డాలర్**

భారత కరెన్సీ సరికొత్త జీవితకాల కనిష్ఠ స్థాయికి పతనమైంది. డాలర్‌తో రూపాయి మారకం విలువ ఒక్కరోజే 49 పైసలు క్షీణించి రూ.87.11 వద్ద ముగిసింది. ఒక దశలో ఎక్స్ఛేంజ్ రేటు ఏకంగా 67 పైసల నష్టంతో రూ.87.29 స్థాయికి చేరినప్పటికీ.. మన కరెన్సీ మళ్లీ కాస్త కోలుకుంది. డాలర్‌తో మారకం రేటు రూ.87 స్థాయిని దాటడం ఇదే తొలిసారి. టారిఫల ప్రభావంతో అంతర్జాతీయంగా డాలర్ ఇండెక్స్ బలపడటంతోపాటు ఈక్విటీ మార్కెట్లో నష్టాలు ఇందుకు కారణమయ్యాయి. ముడి చమురు ధరల పెరుగుదల కూడా రూపాయిపై ఒత్తిడి పెంచింది. డాలర్ క్రమంగా బలపడుతుండటంతో పాటు మన ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు తరలిపోతున్న నేపథ్యంలో రూపాయిపై ఒత్తిడి కొనసాగనుందని మిరే అసెట్ షేర్‌ఖాన్ రీసెర్చ్ అనలిస్ట్ అనూజ్ చౌదరి అన్నారు. ఆర్‌బీఐ జోక్యం చేసుకుంటే మన కరెన్సీకి కొంత మద్దతు లభించవచ్చన్నారు. కాగా, 6 అంతర్జాతీయ కరెన్సీలతో పోలిస్తే డాలర్ ఇండెక్స్ 1.01 శాతం పెరిగి 109.46కు చేరుకుంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ రకం ముడి చమురు పీపా ధర ఒక దశలో 1.41 శాతం పెరిగి 76.74 డాలర్ల స్థాయిలో ట్రేడైంది.


**గోల్డ్ ఏ: రూ.85,000**

పసిడి మళ్లీ కొండెక్కుతోంది. దేశీయంగా ధరలు సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయికి ఎగబాకాయి. ఢిల్లీ మార్కెట్లో 99.9 స్వచ్ఛత బంగారం రేటు 10 గ్రాములు మరో రూ.400 పెరుగుదలతో రూ.85,300కు చేరుకుంది. పసిడి రూ.85,000 మైలురాయిని దాటడం ఇదే తొలిసారి. వెండి సైతం కిలోపై రూ.300 పెరుగుదలతో రూ.96,000 చేరింది. అంతర్జాతీయ మార్కెట్లో వీటి ధరలు ఎగబాకడంతో పాటు దేశీయంగా రూపాయి విలువ పతనం ఇందుకు ప్రధాన కారణమయ్యాయని బులియన్ మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఈక్విటీల్లోని పెట్టుబడులను క్రమంగా బులియన్ వైపు మళ్లిస్తున్నారని బులియన్ నిపుణులు చెబుతున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

శుక్రవారం 04 - 04 - 2025

# ప్రియాంక సీరిస్ తో రూ. 2135 కోట్ల నష్టం




ప్రియాంక చోప్రా సిటాడెల్ సీజన్ 2 స్ట్రీమింగ్ వాయిదా పడింది. మొదటి సీజన్ కు భారీ నష్టాలు రావడంతో సీజన్ 2 బిజినెస్ లో భారీ లోటు జరిగిందని తెలుస్తోంది.నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ లాంటి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు వెబ్ సిరీస్‌ల కోసం వందల కోట్లు పెట్టుబడి పెడుతున్నాయి. ఈ సిరీస్‌లకు ప్రపంచవ్యాప్తంగా క్రేజ్ కూడా బాగానే ఉంటోంది. చాలా సిరీస్‌లు కోట్లాది మంది ప్రేక్షకులను అలరిస్తున్నాయి. కానీ సిటాడెల్ (%జఙ్ఝుఎవశ్రీ%) – సీజన్ 1 మాత్రం ఈ హైప్‌ను అందుకోలేక ఫ్లాప్ అయింది. దేశీగాళ్ ప్రియాంక చోప్రా (%ుాతీఱఅఝఅఝ జప్త్రశీజూతీఝ%) ఈ భారీ ప్రాజెక్ట్‌లో నటించినా, అది ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. దాదాపు 2,560 కోట్ల రూపాయల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సిరీస్, 2,135 కోట్ల రూపాయల నష్టాన్ని చవిచూసింది. స్టార్ కాస్ట్ ఉన్నా, ప్రేక్షకులు ఎందుకో దీన్ని ఆదరించలేదు. దీంతో నెక్స్ట్ పార్ట్ స్ట్రీమింగ్ విషయంలో మేకర్స్ సమస్యలు ఎదుర్కొంటున్నారట.సిటాడెల్ సీజన్ 1 ఫెయిల్ అవ్వడంతో, సీజన్ 2 గురించి సందేహాలు మొదలయ్యాయి. సెట్స్ మీదకు వెళ్తుందా లేదా అని అంతా ఆలోచనలో పడ్డారు. అయితే సెకండ్ సీజన్ అప్పటికే మొదలు పెట్టడంతో ప్రైమ్ వీడియో టీమ్ బడ్జెట్‌ను భారీగా కుదించిందని అంటున్నారు. పరిమిత ఖర్చుతోనే రెండో సీజన్‌ను తీసుకు రావాల్సి వచ్చిందట. నిజానికి ఈ సీజన్ షూటింగ్ 2024 నవంబర్ చివరికి పూర్తయినా, పోస్ట్ ప్రొడక్షన్ సహా అన్ని పనులు ముగిసినా, ఆర్థిక సమస్యల కారణంగా ఓటీటీ స్ట్రీమింగ్ 2026కి వాయిదా పడిందని అంటున్నారు.అక్కడ సిటాడెల్ ఫట్ అయినా, ఇక్కడ ఇండియన్ వెర్షన్ మాత్రం హిట్ కొట్టింది. రాజ్ అండ్ డీకే రూపొందించిన "సిటాడెల్ – హనీ బన్నీ" అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతూ సక్సెస్ సాధించింది. ఈ సిరీస్‌లో ప్రియాంక చోప్రా పాత్రలో సమంత (%ఝఝఝత్ష్టు%) నటించి, మంచి పేరు తెచ్చుకుంది. ఇంటర్నేషనల్ వెర్షన్ భారీ నష్టాలతో సతమతమైతే, ఇండియన్ వెర్షన్ మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకుని విజయం సాధించడం హాట్ టాపిక్ గా మారింది. ఒకవైపు భారీ బడ్జెట్ తో తీసిన ఈ సీరిస్ నష్టాల్లో కూరుకుపోతే, ఇక్కడ స్మార్ట్‌గా తీసిన సిరీస్ హిట్ అవడం ఓటీటీ నిర్మాతలకు కొత్త పాఠం నేర్పినట్టయ్యింది.

# తమన్నా స్పెషల్ రైడ్

స్పెషల్ సాంగ్స్ చేయడంలో హీరోయిన్ తమన్నా సమ్‌థింగ్ స్పెషల్. హీరోయిన్‌గా చేస్తూనే, మరోవైపు వీలైనప్పుడల్లా స్పెషల్ సాంగ్స్ చేస్తుంటారు తమన్నా. ఇలా కెరీర్‌లో ఇప్పటికే పదికి పైగా ప్రత్యేక పాటల్లో నటించారీ బ్యూటీ. అయితే రజనీకాంత్ 'జైలర్'లో 'కావాలయ్యా...', రాజ్‌కుమార్ రావు%–శ్రద్ధా కపూర్ 'స్త్రీ 2'లో 'ఆజ్ కా రాత్' సాంగ్స్‌లో తమన్నా నెక్స్ట్ లెవల్ పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఇక తాజాగా అజయ్ దేవగన్ 'రైడ్ 2' సినిమాలో తమన్నా ఓ స్పెషల్ సాంగ్ చేయనున్నారని బాలీవుడ్ టాక్. అంతేకాదు... ఈ స్పెషల్ సాంగ్‌లో తమన్నాతో పాటు యో యో హనీ సింగ్ కూడా ఉంటారట. ఇంకా 'ఆజ్ కీ రాత్..' పాటకు కొరియోగ్రఫీ చేసిన విజయ్ గంగూలీయే 'రైడ్ 2'లోని స్పెషల్ సాంగ్‌కూ కొరియోగ్రఫీ చేయనున్నారట. రాజ్‌కుమార్ గుప్తా దర్శకత్వంలో రూపొందుతున్న 'రైడ్ 2' మూవీ త్వరలో రిలీజ్ కానుంది. 2018లో వచ్చిన 'రైడ్'కి సీక్వెల్‌గా 'రైడ్ 2' రూపొందుతోంది.





అప్పుడే 29 ఏళ్లా? అసలు నమ్మబుద్ధి కావడం లేదు!

హీరోయిన్ రష్మిక మందన్నా చలనచిత్ర పరిశ్రమలో బిజీ హీరోయిన్‌గా మారిపోయింది. యానిమల్, పుష్ప 2: ద రూల్, ఛావా.. ఇలా వరుస బ్లాక్‌బస్టర్స్ అందుకుని బాక్సాఫీస్ క్వీన్‌గానూ మారింది. అయితే రంజాన్ పండక్కి రిలీజైన హిందీ సినిమా సికందర్ మాత్రం అంచనాలను అందుకోలేకపోయింది.

**నా విషయంలో నిజం కాదు**

అయితేనేం.. ఈ బ్యూటీ చేతిలో ప్రస్తుతం మూడు సినిమాలున్నాయి. ఎంత బిజీగా ఉన్నా సరే సోషల్ మీడియా ద్వారా అభిమానులతో నిత్యం టచ్‌లో ఉంటుంది. మరో మూడు రోజుల్లో రష్మిక మందన్నా బర్త్‌డే (ఏప్రిల్ 4). ఈూ సందర్భంగా ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఓ పోస్ట్ పెట్టింది. 'ఇది నా బర్త్‌డే మంత్.. చాలా ఎగ్జయిట్‌గా ఉన్నాను. వయసు పెరిగే కొద్దీ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలన్న ఆసక్తి సన్నగిల్లుతుందని విన్నాను.

**నమ్మబుద్ధి కావట్లే**

కానీ నా విషయంలో మాత్రం అది నిజం కాదు. ఏ యేటికాయేడు నా బర్త్‌డే జరుపుకునేందుకు మరింత సంతోషంగా, ఆతృతగా ఎదురుచూస్తున్నాను. అప్పుడే నాకు 29 ఏళ్లు వచ్చేస్తున్నాయంటే నమ్మబుద్ధి కావడం లేదు. గడిచిన ఏడాదిలో సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నాను. అందుకోసమైనా ఈ బర్త్‌డే సెలబ్రేట్ చేసుకోవాల్సిందే!' అని రాసుకొచ్చింది.

# కెరీర్ గురించి పోలిమేర బ్యూటీ



కామాక్షి భాస్కర్ల ఎంచుకునే స్క్రిప్ట్‌లు, చేస్తున్న సినిమాలు, పోషిస్తున్న పాత్రల గురించి అందరికీ తెలిసిందే. ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో కామాక్షి భాస్కర్ల దూసుకుపోతోన్నారు.ఎంచుకునే స్క్రిప్ట్‌లు, చేస్తున్న సినిమాలు, పోషిస్తున్న పాత్రల గురించి అందరికీ తెలిసిందే. ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో కామాక్షి భాస్కర్ల దూసుకుపోతోన్నారు. ఆమె ప్రస్తుతం అల్లరి నరేష్ హీరోగా తెరకెక్కుతన్న హారర్ థ్రిల్లర్ '12 రైల్వే కాలనీ'తో బిజీగా ఉన్నారు. కామాక్షి ఇటీవలే నవీన్ చంద్ర సినిమా షూటింగ్‌ను పూర్తి చేసుకున్నారు. మరో వైపు బ్లాక్‌బస్టర్ ఫ్రాంచైజ్ పోలిమేర మూడో పార్ట్ షూటింగ్‌ను స్టార్ట్ చేయబోతోన్నారు. ప్రస్తుతం డిఫరెంట్ ప్రాజెక్టులతో కామాక్షి బిజీగా ఉన్నారు. కామాక్షి మాట్లాడుతూ "మూడు చిత్రాలలోనూ నేను విభిన్న పాత్రలను పోషిస్తున్నాను. ఈ మూడు ప్రాజెక్టులు నా కెరీర్ కు కీలకం కానున్నాయి. ఒకే టైంలో మూడు ప్రాజెక్టులకు పని చేయడం కష్టమైనప్పటికీ, సినిమా పట్ల ప్యాషన్, ప్రేమ ఉండటంతో కష్టమైనా ఇష్టంగానే ఉంటుంది. నాకు సినిమా సెట్లలో ఉండటమే ఇష్టంగా ఉంటుంది" అని అన్నారు.12 రైల్వే కాలనీ అయినా, పొలిమేర అయినా, సైతాన్ అయినా కామాక్షి తన నటనతో చెరగని ముద్ర వేశారు. ఇలా ప్రతీ సారి డిఫరెంట్ పాత్రలను పోషిస్తుండటంపై స్పందిస్తూ.. 'సినిమాలోని పాత్రకు కనెక్ట్ అవ్వడం, ఆ కారెక్టర్‌కు నిజాయితీగా ఉండటం వల్ల యాక్టర్ తనలోని కొత్త కోణాలను ఆవిష్కరించుకోగలరు. సవాల్‌గా అనిపించే పాత్రలను ఎంచుకోవడం, కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి నటించే పాత్రలనే నేను ఎంచుకుంటూ వస్తున్నాను. స్క్రిప్ట్, డైరెక్టర్ విజన్‌కు అనుగుణంగానే పని చేస్తున్నాను. నా కోసం పాత్రలు రాసే దర్శకులకే క్రెడిట్ ఇస్తాను. నాలోని నటిని బయటకు తీసుకొచ్చేది వారే. ప్రతి పాత్ర ఒక కొత్త ప్రయాణం అని నేను నమ్ముతాను' అని అన్నారు.

# తమన్నా స్పెషల్ రైడ్



స్పెషల్ సాంగ్స్ చేయడంలో హీరోయిన్ తమన్నా సమ్‌థింగ్ స్పెషల్. హీరోయిన్‌గా చేస్తూనే, మరోవైపు వీలైనప్పుడల్లా స్పెషల్ సాంగ్స్ చేస్తుంటారు తమన్నా. ఇలా కెరీర్‌లో ఇప్పటికే పదికి పైగా ప్రత్యేక పాటల్లో నటించారీ బ్యూటీ. అయితే రజనీకాంత్ 'జైలర్'లో 'కావాలయ్యా...', రాజ్‌కుమార్ రావు%–శ్రద్ధా కపూర్ 'స్త్రీ 2'లో 'ఆజ్ కా రాత్' సాంగ్స్‌లో తమన్నా నెక్స్ట్ లెవల్ పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఇక తాజాగా అజయ్ దేవగన్ 'రైడ్ 2' సినిమాలో తమన్నా ఓ స్పెషల్ సాంగ్ చేయనున్నారని బాలీవుడ్ టాక్. అంతేకాదు... ఈ స్పెషల్ సాంగ్‌లో తమన్నాతో పాటు యో యో హనీ సింగ్ కూడా ఉంటారట. ఇంకా 'ఆజ్ కీ రాత్..' పాటకు కొరియోగ్రఫీ చేసిన విజయ్ గంగూలీయే 'రైడ్ 2'లోని స్పెషల్ సాంగ్‌కూ కొరియోగ్రఫీ చేయనున్నారట. రాజ్‌కుమార్ గుప్తా దర్శకత్వంలో రూపొందుతున్న 'రైడ్ 2' మూవీ త్వరలో రిలీజ్ కానుంది. 2018లో వచ్చిన 'రైడ్'కి సీక్వెల్‌గా 'రైడ్ 2' రూపొందుతోంది.

# మరోసారి భయపెట్టదానికి వస్తున్న 'చోరి'

'చోరి' చిత్రం ప్రేక్షకుల్ని ఎంతగా అలరించిందో తెల్సిందే. 2021లో వచ్చి ప్రేక్షకులను భయపెట్టిన సినిమా ఇది.ఇప్పుడు దీనికి సీక్వెల్ గా 'చోరీ 2' రానుంది. విశాల్ ఫూరియా దర్శకత్వం వహించిన ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా ఏప్రిల్ 11 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 'పీడకలలు ఎప్పటికీ మర్చిపోలేం. అవి ఈసారి మరింత దారుణంగా ఉంటాయి' అంటూ ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్ర బృందం. ఈ సినిమాలో బాలీవుడ్ నటి నుష్రత్ బరూచా ప్రధానపాత్రలో నటించారు.




# సడెన్‌గా తెలుగులోకి వచ్చేసిన 'జాబిలమ్మ నీకు అంత కోపమా'

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ దర్శకత్వం వహించిన చిత్రం 'నిలవుక్కు ఎన్ మేల్ ఎన్నడి కోబం'.. తెలుగులో 'జాబిలమ్మ నీకు అంత కోపమా'పేరుతో విడుదలైంది. అయితే, ఎలాంటి ప్రకటన లేకుండా ఇప్పుడు తెలుగులో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది. పవీష్, అనిఖా సురేంద్రన్, ప్రియా ప్రకాశ్ వారియర్, మాథ్యూ థామస్, వెంకటేశ్ మీనన్, రబియా ఖతూన్, రమ్యా రంగనాథన్ ప్రధాన పాత్రల్లో ఇందులో నటించారు. ఇప్పటికే అమెజాన్ ప్రైమ్‌లో తమిళ్ వర్షన్ అందుబాటులో ఉంది. అయితే, తాజాగా తెలుగు వర్షన్ కూడా స్ట్రీమింగ్ అవుతుంది.'జాబిలమ్మ నీకు అంత కోపమా' మూవీ ఫిబ్రవరి 21న థియేటర్స్‌లోకి వచ్చేసింది. బాక్సాఫీస్ వద్ద యూత్‌ను మెప్పించిన ఈ చిత్రం ఇప్పుడు తెలుగు వర్షన్ అమెజాన్ ప్రైమ్‌లో సడెన్‌గా స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమాని తెరకెక్కించారు. యువతరంతో పాటు కుటుంబ ప్రేక్షకులకు నచ్చేలా ఈ మూవీ ఉంటుంది. ఆర్కేప్రొడక్షన్స్‌తో కలిసి ధనుష్ సొంత నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ పథాకంపై ఈ సినిమాను నిర్మించారు.




Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332